అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :228 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 22 - ఫిబ్రవరి - 2026

# పవన్ కల్యాణ్ చొరవతో కొణిదెల గ్రామానికి మహర్దశ



రూ. 50 లక్షల విరాళంతో 90,000 లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం

వివిధ పథకాల ద్వారా గ్రామానికి రూ. 6 కోట్లకు పైగా నిధులు

ఎన్నికల ముందు ఇచ్చిన దత్తత హామీని నెరవేరుస్తున్న పవన్

రోడ్లు, డ్రైన్లు, ఇళ్ల నిర్మాణంతో గ్రామ రూపురేఖల మార్పు

అమరావతి : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేక చొరవతో నంద్యాల జిల్లా, నందికొట్కూరు మండలంలోని కొణిదెల గ్రామ రూపురేఖలు మారుతున్నాయి. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గ్రామాభివృద్ధికి నడుం బిగించిన పవన్, తన వ్యక్తిగత విరాళంతో పాటు ప్రభుత్వ పథకాల ద్వారా కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేయించారు. ఆయన అందించిన రూ. 50 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా గ్రామస్థుల దశాబ్దాల తాగునీటి కష్టాలు తీరనున్నాయి. మిగతా..2లో

# ఏఐ సమ్మిట్ వద్ద యూత్ కాంగ్రెస్ నిరసనలపై కేటీఆర్ స్పందన



అంతర్జాతీయ సదస్సులను రాజకీయ ప్రదర్శనలకు ఉపయోగించడంపై కేటీఆర్ మండిపాటు

ఇది దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే చర్య అని వ్యాఖ్య

ఇలాంటి వేదికల్లో హుందాగా వ్యవహరించాలని సూచన

హైదరాబాద్ ఢిల్లీలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ – 2026 వేదిక వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన నిరసనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇలాంటి అంతర్జాతీయ సదస్సులను రాజకీయ ప్రదర్శనలకు ఉపయోగించడం దేశ ప్రతిష్ఠను దెబ్బతీసే చర్య అని అభివర్ణించారు. అంతర్జాతీయ సదస్సులు దేశ ప్రతిభను, సామర్థ్యాన్ని ప్రపంచానికి మిగతా..2లో

## కాంగ్రెస్ కార్యకర్తల నిరసన దిగ్భ్రాంతి కలిగించింది



2

- ఏఐ సదస్సులో యూత్ కాంగ్రెస్ ఆందోళనపై మంత్రి లోకేశ్ ఆగ్రహం
- దేశ ప్రతిష్ఠ దెబ్బతీసేలా వ్యవహరించారని తీవ్ర విమర్శ
- ప్రతిష్ఠాత్మక వేదికలను రాజకీయాలకు వాడుకోవడం సరికాదన్న లోకేశ్
- ఆవిష్కరణలపై దృష్టిపెట్టి దేశాన్ని నిర్మించుకోవాలని పిలుపు

# ఎన్టీఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన అగ్రి షోను సందర్శించిన హరీశ్ రావు

తెలంగాణలో యూరియా కొరతను నివారించాలని డిమాండ్

రైతులకు ఆధునిక పరికరాలను సబ్సిడీపై ఇవ్వాలని డిమాండ్



హైదరాబాద్: రైతుబడి అగ్రి షో వంటి కార్యక్రమాలను ప్రభుత్వం నిర్వహిస్తే రైతులకు మేలు జరుగుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మైదానంలో ఏర్పాటు చేసిన అగ్రి షోను ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణలో యూరియా కొరతను నివారించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఆధునిక పరికరాలను సబ్సిడీపై ఇవ్వాలని అన్నారు. సాగు పనిముట్లకు రాయితీపై రైతుల పక్షాన అసెంబ్లీలో చర్చిస్తామని హరీశ్ రావు వెల్లడించారు. అగ్రి వంటి కార్యక్రమాలు రైతులకు అన్ని రకాలుగా దోహదపడుతాయని అన్నారు. ఈ అగ్రి షో కార్యక్రమంలో రైతుబడికి చెందిన రాజేందర్ రెడ్డి మాజీ మంత్రి హరీశ్ రావుపై ప్రశంసలు కురిపించారు. హరీశ్ రావు మంత్రిగా ఉన్న సమయంలో స్వయంగా తనకు ఫోన్ చేసి సాగర్‌లో స్థానిక పరిపాలన లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, దీని మీద వార్తలు రాస్తే దాని ఆధారంగా చర్యలు తీసుకుంటానని తనకు చెప్పారని గుర్తుచేసుకున్నారు. అప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు కింద పాలన ఉండేదని అన్నారు.

## ఈ నెల 26 నుంచి జనసేన ఉద్యమి సభ్యత్వాలు.. నాదెండ్ల మనోహర్ కీలక సూచనలు

పార్టీ నేతలతో నాదెండ్ల మనోహర్ టెలీకన్ఫరెన్స్

క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచన

జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలన్న నాదెండ్ల



అమరావతి : జనసేన పార్టీ బలోపేతం దిశగా ఆ పార్టీ మరో కీలక అడుగు వేస్తోంది. జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 26న ప్రారంభం కానుంది. ఈ ప్రణాళికపై పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన జనసేన అగ్రనేత, మంత్రి నాదెండ్ల మనోహర్... క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. రెండు వారాల సమయాన్ని వినియోగించుకుని సమష్టిగా భారీగా సభ్యత్వాలను చేయించేలా లక్ష్యాలు పెట్టుకోవాలని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించనున్నట్టు తెలిపారు. మిగతా..2లో

## కశ్మీర్, పంజాబ్ లో IEDలు గుర్తింపు ఉగ్రముప్పు వేళ భద్రత కట్టుదిట్టం!



2

- దిల్లీకి ఉగ్రముప్పు- లష్కరేతోయిబా ఐఈడీ దాడులకు ప్లాన్ చేసినట్లు నిఘా వర్గాలు వెల్లడి

ఢిల్లి : దేశ రాజధాని దిల్లీలో ఉగ్రదాడులకు లష్కరేతోయిబా కుట్ర చేసిందన్న నిఘావర్గాల హెచ్చరికల వేళ పంజాబ్, జమ్మూకశ్మీర్‌లలో రెండు ఐఈడీలను గుర్తించడం తీవ్ర కలకలం రేపింది. అమృత్‌సర్‌లోని రయ్యా పోలీస్ పోస్టు సమీపంలో ఓ అనుమానాస్పద బ్యాగ్‌ను గుర్తించిన పోలీసులు అందులో తనిఖీ చేయగా ఐఈడీ కనిపించింది. వెంటనే బాంబు నిర్వీర్య బృందాలను రప్పించిన పోలీసులు ఐఈడీని డిఫ్యూజ్ చేయించారు.

# మోదీ చేసిన ద్రోహం బయటపడింది ఆయన పూర్తిగా సరెండర్ అయిపోయారు

- మోదీ సర్కార్ ది 'క్లూలెస్' విదేశాంగ విధానం
- ఆయన ఏకపక్షంగా లొంగిపోయారు



2లో..

ఢిల్లి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గ్లోబల్ టారిఫ్ లను యూఎస్ సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మోదీపై విరుచుకుపడ్డారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో, మోదీ దేశానికి చేసిన ద్రోహం బయపడిందని వ్యాఖ్యానించారు. భారత్ -యూఎస్ డీల్ విషయంలో మోదీ పూర్తిగా రాజీపడ్డారని ఆరోపించారు. మరోవైపు, ప్రధాని మోదీ తన ఇమేజ్ ను కాపాడుకునే ఆరాటంలో మన దేశాన్ని అమెరికాకు అప్పగించారని కాంగ్రెస్ విమర్శించింది."ప్రధాని మోదీ రాజీ పడ్డారు. ఆయన చేసిన ద్రోహం ఇప్పుడు బయటపడింది. ఆయన తిరిగి చర్చలు జరపలేరు. ఒకవేళ చేసినా ఆయన మళ్లీ లొంగిపోతారు."

**రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత ఎక్స్ పోస్ట్**

**ఏకపక్షంగా లొంగిపోయారు!**

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ సర్కార్ పై శనివారం విమర్శలు గుప్పించారు. భారత్ -యూఎస్ ట్రేడ్ డీల్ అనేది మోదీ ప్రభుత్వం 'దిక్కుతోచని విదేశాంగ విధానమా?', లేదా అమెరికా ముందు 'ఏకపక్షంగా లొంగిపోవడమా?' అని ప్రశ్నించారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు వెలువడే వరకు వేచి చూడకుండా, మోదీ ప్రభుత్వం ఎందుకు అంత హడావుడిగా ఈ 'ట్రాప్ డీల్ 'లోకి దూకిందని,

# భారత్-బ్రెజిల్ కలిస్తే గ్లోబల్ సౌత్ మరింత బలోపేతం

- భారత్ పర్యటనలో బ్రెజిల్ అధ్యక్షుడు లులా ద సిల్వా
- రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం
- గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో పాల్గొన్న లులాకు మోదీ కృతజ్ఞతలు



2లో..

ఢల్లి : అంతర్జాతీయ వేదికపై భారత్, బ్రెజిల్ దేశాలు కలిసి పనిచేస్తే 'గ్లోబల్ సౌత్' స్వరం మరింత బలోపేతం అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్, బ్రెజిల్ దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రానున్న రోజుల్లో భారీగా పెంచాలని నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చే ఐదేళ్లలో ఈ వాణిజ్యాన్ని ఏకంగా 20 బిలియన్ డాలర్లకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. భారత పర్యటనలో ఉన్న బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా ద సిల్వాతో ప్రధాని మోదీ శనివారం దిల్లీ సమావేశమయ్యారు. ఇరువురి నేతల మధ్య కీలక ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. భవిష్యత్ కోసం డిజిటల్ పార్ట్‌నర్‌షిప్, రేర్‌ఎర్త్ అండ్ క్రిటికల్ మినరల్స్, స్టీల్ సరఫరా గొలుసులో మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారానికి సంబంధించి మూడు ఒప్పందాలపై వారిద్దరు సంతకాలు చేశారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్త విలేకరుల సమావేశంలో

## అమెరికాతో ఒప్పందాల వల్ల మన రైతులకు నష్టం



2

- కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులంతా తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు..

హైదరాబాద్, ఫిబ్రవరి 21 : కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల

# పార్టీలో కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని తెలిపిన రేవంత్ రెడ్డి

- నేతలందరినీ కలిసి తన ఆలోచన చెప్పి వారిని ఒప్పించానన్న ముఖ్యమంత్రి
- అందరి కృషి వల్ల తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకున్నదన్న ముఖ్యమంత్రి



వివరాలు 2లో..

హైదరాబాద్: తాను టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టే నాటికి పార్టీ పరిస్థితి క్లిష్టంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీలో కూడా కొందరి నుంచి వ్యతిరేకత ఎదుర్కొన్నానని, నేతలందరినీ కలిసి తన ఆలోచన చెప్పి వారిని ఒప్పించానని గుర్తుచేసుకున్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరిలో నిర్వహించిన ఏపీ, తెలంగాణ డీసీసీ అధ్యక్షుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీలో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీలో లేదని వెల్లడించారు. మనలో మనం కొట్టుకుంటే పార్టీలో కష్టపడి పనిచేసే లక్షలాది మంది కార్యకర్తలకు అన్యాయం చేసినట్లు అవుతుందని అన్నారు. అందరి కృషి వల్లే తెలంగాణలో పార్టీ తిరిగి పుంజుకున్నదని అన్నారు. డీసీసీ అధ్యక్షులుగా బాగా పనిచేసిన వారికి ఎమ్మెల్యే టిక్కెట్లు ఇచ్చామని, ఎమ్మెల్యే టిక్కెట్లు రాని వారికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చామని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన మరో అరవై మందికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చామని

## కాటిపల్లి ఇంటిపై కాంగ్రెస్ గూండాయిజం చేసింది.. రేవంత్ సమాధానం చెప్పాలి

- ఎమ్మెల్యే ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేశారన్న ఎంపీ
- సామాన్యులకు రక్షణ ఎలా ఇస్తుందో ముఖ్యమంత్రి చెప్పాలని నిలదీత
- కామారెడ్డిలో రేవంత్ రెడ్డిని కాటిపల్లి ఓడించడం కాంగ్రెస్ జీర్ణించుకోలేకపోతోందని వ్యాఖ్య



2 లో

హైదరాబాద్: కామారెడ్డి బీజేపీ శాసనసభ్యుడు కాటిపల్లి వెంకటరమణారెడ్డి నివాసంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఖండించారు.

మొదటి పేజీ తరువాయి

## ఈ నెల 26 నుంచి జనసేన ఉద్యమి సభ్యత్వాలు..
# నాదెండ్ల మనోహర్ కీలక సూచనలు

క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలు సేకరించి స్పష్టమైన నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో చొరవ చూపితే పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చెప్పారు. జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలని... కొత్త సభ్యుల చేరికపై దృష్టి పెట్టాలని సూచించారు. గతంలో 12.6 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయని... ఈసారి రెట్టింపు సభ్యత్వాలు లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్తల నిరసన దిగ్భ్రాంతి కలిగించింది

అమరావతి : ఢిల్లీలో నిన్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026"లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సృష్టించిన గందరగోళంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం, విచారం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వేదికపై వారి ప్రవర్తన దిగ్భ్రాంతికి గురిచేసిందని తెలిపారు. ఏఐ రంగంలో ఎదుగుతున్న భారత్ శక్తిని ప్రపంచానికి చాటేందుకు ఉద్దేశించిన సదస్సులో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ మేరకు లోకేశ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "ఏఐ సూపర్ పవర్‌గా భారత్ ఎదుగుతున్న తీరును ప్రదర్శించేందుకు ఈ సదస్సు ఒక గొప్ప అవకాశం. అలాంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమాన్ని రాజకీయ వేదికగా మార్చడం ద్వారా ప్రపంచం ముందు మనందరి ప్రతిష్ఠను తగ్గించారు. ఇది దిగ్భ్రాంతికరం, విచారకరం" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం ఇంతకంటే మెరుగైన గౌరవానికి అర్హమైనదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం ఇలాంటి చిల్లర రాజకీయాలను పక్కనపెట్టి, ఆవిష్కరణలు, నైపుణ్యం ద్వారా దేశ నిర్మాణానికి ప్రాధాన్యత ఇద్దాం" అని లోకేశ్ పిలుపునిచ్చారు. దేశ ప్రతిష్ఠకు సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయడం తగదని ఆయన హితవు పలికారు.

## కశ్మీర్, పంజాబ్ లో IEDలు గుర్తింపు
# ఉగ్రముప్పు వేళ భద్రత కట్టుదిట్టం!

కశ్మీర్‌లోని సఫపొరా ప్రాంతంలో ఓ రోడ్డు పక్కన పారవేసిన బ్యాగ్‌ను తనిఖీ చేయగా ఇంప్రవైజ్డ్ పేలుడు పరికరం లభ్యమైందని పోలీసులు తెలిపారు. వెంటనే అక్కడకు చేరుకున్న బాంబ్ స్క్వాడ్ బృందం దాన్ని నిర్వీర్యం చేసిందని వెల్లడించారు. కాగా జమ్మూకశ్మీర్‌లో ఈ వారంలో ఐఈడీలను గుర్తించడం ఇది మూడోసారి. ఈ ఐఈడీలకు ఢిల్లీలో ఉగ్రదాడి కుట్రలకు లింకులు లేవని ప్రాథమికంగా పోలీసులు భావిస్తున్నారు.

### ఎర్రకోట, చాందినీ చౌక్ లే టార్గెట్ !

ఢిల్లీలో లష్కరే తోయిబా ఉగ్రవాదులు ఐఈడీ (ఇంప్రొవైజ్డ్ ఎక్స్ ప్లోజివ్ డివైస్ )తో దాడులు చేసేందుకు కుట్ర పన్నారని నిఘా వర్గాలు సమాచారం అందించాయి. ముఖ్యంగా ఎర్రకోట పరిసర ప్రాంతాలు, చాందినీ చౌక్ లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా దాడులు చేసే అవకాశం ఉందని తెలిపాయి. అంతేకాదు ఢిల్లీతోపాటు దేశంలోని ఇతర నగరాల్లోని ప్రముఖ దేవాలయాలపై కూడా దాడులు జరిగే అవకాశం ఉందని హెచ్చరించాయి. దీనితో ఢిల్లీ పోలీసులు, భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. ఇప్పటికే ఎర్రకోట, చాందినీ చౌక్ ప్రాంతాల్లో పారామిలటరీ బలగాలను మోహరించారు. సీసీటీవీ కెమెరాలు, బాంబు డిటెక్షన్ స్క్వాడ్ లు, డాగ్ స్క్వాడ్ లతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రతీకార దాడికి యత్నం! 2026 ఫిబ్రవరి 6న పాకిస్థాన్ లోని ఇస్లామాబాద్ లో ఒక మసీదులో భారీ పేలుడు జరిగింది. ఈ ఘటనలో 31 మంది మరణించారు. దీనికి ప్రతీకారంగా లష్కరే తోయిబా ఈ దాడులకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఆ దాడులకు తామే బాధ్యులమని ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్ఐఎస్) ప్రకటించినప్పటికీ, లష్కరే తోయిబా భారత్ ను లక్ష్యంగా చేసుకుంటుండడం గమనార్హం.

## పార్టీలో కొందరి నుంచి వ్యతిరేకత
# ఎదుర్కొన్నానని తెలిపిన రేవంత్ రెడ్డి

పార్టీలో అందరి పనితీరుపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని హెచ్చరించారు. పార్టీ కోసం శ్రమించే వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారు. మెరిట్ ప్రకారమే పార్టీలో అవకాశాలు వస్తాయన్నారు. డీసీసీ పదవి ఎంతో విలువైనదని, దీనిని ఏమాత్రం దుర్వినియోగం చేసుకోవద్దని హితవు పలికారు. మంచి ప్రతిభ కనబరిస్తే ఆ తర్వాత ఎమ్మెల్యే, మంత్రి, ముఖ్యమంత్రి కూడా కావొచ్చని అన్నారు. నాయకులు ఎప్పుడూ ప్రజల్లో ఉండాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారని గుర్తుచేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం వేల కోట్ల రూపాయలను ఆ రోజుల్లోనే త్యాగం చేశారని, జవహర్ లాల్ నెహ్రూ జైల్లో ఉన్నారని తెలిపారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు.

# అమెరికాతో ఒప్పందాల వల్ల మన రైతులకు నష్టం

మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు. మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు ఇవాళ (శనివారం) హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశం చేశారు.

### రైతు భరోసా రావడం లేదు..

గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా రావడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. కేవలం 12 గంటల పాటే విద్యుత్ సరఫరా ఇస్తున్నారని, ఎరువులు సకాలంలో అందడం లేదని చెప్పుకొచ్చారు. అన్నదాతల సమస్యలను త్వరలో జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేసే రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రోన్లు, ట్రాక్టర్లు సబ్సిడీకి ఇచ్చే విధంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## కాటిపల్లి ఇంటిపై కాంగ్రెస్ గూండాయిజం చేసింది..
# రేవంత్ సమాధానం చెప్పాలి

వెంకటరమణారెడ్డికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఎమ్మెల్యే నివాసంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిపై స్పందించారు. ఒక ఎమ్మెల్యే ఇంటిపై కాంగ్రెస్ పార్టీ దాడి చేసి గూండాయిజం చేస్తోందని ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు. ఇలాంటి ప్రభుత్వం ఇక సామాన్య ప్రజలకు ఏం రక్షణ ఇస్తుందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ఇలాంటి దాడులను ఎట్టి పరిస్థితుల్లో సహించరని, హింసను క్షమించరని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఓడించారని, ఆ తర్వాత అక్కడ బీజేపీ క్రమంగా మరింత బలపడుతోందని, దీనిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ శ్రేణులు దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అల్లర్లకు పాల్పడటం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ దాడికి రేవంత్ రెడ్డిదే బాధ్యత అన్నారు. కాటిపల్లి వెంకటరమణారెడ్డికి బీజేపీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని పేర్కొన్నారు.

## ఏఐ సమ్మిట్ వద్ద యూత్ కాంగ్రెస్
# నిరసనలపై కేటీఆర్ స్పందన



చూపించే వేదికలని అన్నారు. ఇలాంటి వేదికల్లో హుందాగా వ్యవహరించాలని చెప్పారు. రాజకీయ విభేదాలు సహజమే అయినా... అభిప్రాయ భేదాలను వ్యక్తపరచడానికి సరైన సమయం, సరైన వేదిక ఉండాలని కేటీఆర్ అన్నారు. గ్లోబల్ ఈవెంట్‌లలో ఇలాంటి నిరసనలు చేపట్టడం వల్ల భారత్‌పై అంతర్జాతీయంగా ప్రతికూల అభిప్రాయం ఏర్పడే ప్రమాదం ఉందని విమర్శించారు. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తున్న సమయంలోనే యూత్ కాంగ్రెస్ నాయకులు నిరసన చేయడం చాలా విచిత్రంగా ఉందని వ్యాఖ్యానించారు.

# పేదలకు అండగా ఉంటాం - ఆదాయం పెంచి ఆనందం పంచుతాం

మొదటి పేజీ తరువాయి

ప్రజలకు ఆదాయం వస్తుందని స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందజేశారు. ప్రజావేదిక వద్ద స్టాళ్లను పరిశీలించారు. " వినుకొండలో పీహెచ్‌సీని వందపడకల ఆస్పత్రిగా మారుస్తున్నాం. డయాలసిస్, ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తాం. వినుకొండలో పచ్చదనం పెంచేందుకు నిధులు కేటాయిస్తాం. పశువైద్య కళాశాల, అగ్రికల్చరల్ కాలేజ్ ఏర్పాటు చేస్తాం. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని 2025 జనవరిలో ప్రారంభించాను. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు సాగుతున్నాయి. పచ్చదనం-పరిశుభ్రత, నీరు-మీరుతో ప్రజల వద్దకు వస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటాం. నేను సీఎంగా వచ్చేనాటికి 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. దానిని క్రమా తొలగిస్తున్నాం. వర్షాలు పడినప్పుడు భూ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడింది. కలుషిత నీళ్లు తాగితే డయేరియా వంటి అనేక సమస్యలు వస్తాయి. ప్రజలకు స్వచ్ఛమైన నీరు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం" అని చంద్రబాబు తెలిపారు.

### గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 31 నాటికి చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిది: సీఎం చంద్రబాబు

ఎక్కడ ఉన్నా కార్యక్రమానికి హాజరవుతున్నా : "ప్రతి నెల మూడో శనివారం ఎక్కడ ఉన్నా కార్యక్రమానికి హాజరవుతున్నా.




మున్సిపాలిటీల్లో ఇంటింటికి వెళ్లి చెత్తను వంద శాతం సేకరిస్తున్నారు. మార్చి 31 నాటికి గ్రామీణ ప్రాంతాల్లోనూ చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిది. రాబోయే రోజుల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొస్తుంది. ఇప్పటికే 'సూపర్ సిక్స్' హిట్ అయ్యింది. 'పేదల సేవలో' కార్యక్రమం కింద మొదటి తేదీనే ఇంటింటికి వస్తున్నాం. ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద డబ్బులు ఇస్తున్నాం. ప్రతి ఎకరాకు నీళ్లిస్తున్నాం. గిట్టుబాటు వచ్చే పంటలు వేయిస్తున్నాం. రైతులకు టెక్నాలజీ అలవాటు చేస్తున్నాం. అగ్రికల్చర్ నిపుణులను అందుబాటులో ఉంచుతున్నాం. రైతులు సైతం టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్నారు. మైక్రో ఇరిగేషన్, బిందుసేద్యం తదితర కార్యక్రమాలను నేనే ప్రారంభించా. వారసత్వంగా వచ్చే పంటలే పండిస్తే ఆదాయం లేకుండా ఇబ్బందులు వస్తున్నాయి. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నాం. ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో రూ.5కే భోజనం పెడుతున్నాం. మెరుగైన జీవన ప్రమాణాల కోసం పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. ఆదాయం పెంచే మార్గాలను నేర్పించి వారిని ఆదుకుంటున్నాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. "రైతులంతా టెక్నాలజీ అందిపుచ్చుకుంటున్నారు. మైక్రో ఇరిగేషన్, బిందుసేద్యాన్ని నేనే ప్రారంభించా. వారసత్వ పంటల వల్ల ఆదాయం తగ్గిపోయి ఇబ్బందులు వస్తున్నాయి. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారుచేస్తున్నాం. ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టాలనే ఉద్దేశంతోనే రూ.5కు భోజనం ప్రారంభించాం. స్త్రీ శక్తి కింద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. సంక్షేమ కార్యక్రమాలతో పేదలకు అండగా ఉంటున్నాం.పేదల ఆదాయం పెంచి వారి జీవితాల్లో ఆనందం పంచుతాం. మెరుగైన జీవన ప్రమాణాల కోసం పీ4 కార్యక్రమం తెచ్చాం. ఆదాయం పెంచే మార్గాలను నేర్పించి వారిని ఆదుకుంటున్నాం." - సీఎం చంద్రబాబు "కొత్త విషయాలు నేర్చుకునేందుకు ముందుంటా. ఆదాయానికి చిరునామాగా మన రాష్ట్రం ఉండాలి. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారనేది ప్రజలు గమనించాలి. ఢిల్లీలో జరిగిన ఏఐ సమిట్‌కు కాంగ్రెస్ వాళ్లు ఆటంకం కలిగించారు. నిన్న ఢిల్లీలో కాంగ్రెస్ కార్యకర్తల వైఖరి చూసి చాలా బాధపడ్డా. దేశానికి ఎంతో మేలు చేసే కార్యక్రమాలకు అండగా నిలవాలి" అని చంద్రబాబు అన్నారు. మీ పొలాల వద్దకు సాంకేతికత : "ప్రపంచంలో ఉన్న సాంకేతికతను మీ పొలాల వద్దకు తీసుకొస్తున్నాం. ఢిల్లీలో జరిగిన ఏఐ సదస్సులో 60 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారనేది ప్రజలు గమనించాలి. అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నాం. ప్రజలకు మేలు చేసేందుకే ప్రతి క్షణం ఆలోచిస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక వచ్చిన మార్పులు గమనించాలి. రోడ్లపై గుంతలు పూడుస్తున్నాం, కొత్తవి వేస్తున్నాం. ఏడుకొండలవాడికి అపచారం చేసే స్థాయికి వచ్చారు. ఇప్పుడు మళ్లీ ప్రతిచోటా ప్రజలను రెచ్చగొడుతున్నారు. డ్రగ్స్ మత్తులో ఆడబిడ్డల జోలికొస్తే వారికదే చివరిరోజు అవుతుంది. నేను జైలుకు వెళ్లాల్సి వస్తుందని కలలో కూడా అనుకోలేదు. రాష్ట్రాన్ని, ప్రజలను కాపాడేందుకే జైలుకు వెళ్లా. నేరగాళ్లను రాజకీయాలకు దూరంగా ఉంచాలి. వేంకటేశ్వరస్వామి ఫొటోలను మండలికి తీసుకెళ్లారంటే ఏమనాలి? రాష్ట్రంలో పెనుమార్పులు తెచ్చేందుకు కృషి చేస్తున్నా. మన యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని అనుకుంటున్నా. ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని భావిస్తున్నా" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# మోదీ చేసిన ద్రోహం బయటపడింది- ఆయన పూర్తిగా సరెండర్ అయిపోయారు

మొదటి పేజీ తరువాయి

ఎక్స్ వేదికగా ఖర్గే ప్రశ్నించారు. ఈ ట్రేడ్ డీల్ వల్ల భారత్ భారీగా రాయితీలు కోల్పోయిందని ఆయన ఆరోపించారు. "ఈ వాణిజ్య ఒప్పందం ద్వారా అమెరికన్ ఉత్పత్తులపై సున్నా సుంకాలు విధించారు. తద్వారా భారత వ్యవసాయ మార్కెట్ ను అమెరికా వస్తువుల కోసం తెరిచారు. అంతేకాదు, వచ్చే ఐదేళ్లలో 500 బిలియన్ డాలర్ల విలువైన యూఎస్ వస్తువులను దిగుమతి చేసుకునే ప్రణాళిక మన దేశ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలిగిస్తాయి. ఇక రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేయాలనే నిబంధన వల్ల భారత ఇంధన భద్రతను దెబ్బతీస్తుంది" అని మల్లికార్జున ఖర్గే విమర్శించారు. డిజిటల్ రంగంలో అమెరికాకు అనేక పన్ను రాయితీలు కల్పించడాన్ని ఆయన తప్పుపట్టారు. "భారత జాతీయ ప్రయోజనాలను, వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని పణంగా పెట్టమని మీపై ఎవరు ఒత్తిడి తెచ్చారు? అది ఎప్ స్టీన్ ఫైల్స్ ప్రభావమా?" అని మల్లికార్జున ఖర్గే నిలదీశారు. 140 కోట్ల భారతీయుల ఆత్మగౌరవాన్ని, రైతులు, కార్మికులు, చిన్న



వ్యాపారుల ప్రయోజనాలకు కాపాడే విధంగా న్యాయపరమైన వాణిజ్య ఒప్పందాన్ని ప్రభుత్వం కుదుర్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

### కాస్త వేచి ఉండాల్సింది!

"మోదీ తన బలహీనమైన ప్రతిష్ఠను కాపాడుకోవడానికి తొందరపడకుండా, మరో 18 రోజులు వేచి ఉండాల్సింది. అప్పుడు భారత రైతులు ఈ బాధల నుంచి తప్పించుకునేవారు" అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. అంతేకాదు ఆయన పలు ప్రశ్నలు కూడా సంధించారు.

# భారత్-బ్రెజిల్ కలిస్తే గ్లోబల్ సౌత్ మరింత బలోపేతం

మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. లులా ద సిల్వా రాక పట్ల ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. "అధ్యక్షుడు లులాకు, ఆయనతో వచ్చిన ప్రతినిధుల బృందానికి స్వాగతం పలకడం చాలా ఆనందంగా ఉంది" అని మోదీ అన్నారు. లులా దార్శనికత, నాయకత్వంలో ఇరు దేశాల సంబంధాలు ఎంతో బలపడ్డాయని కొనియాడారు. గత కొన్నేళ్లలో లులాను తాను పలుమార్లు కలిశానని మోదీ గుర్తు చేసుకున్నారు. ప్రతి కలయికలోనూ భారత్‌పై ఆయనకు ఉన్న నమ్మకం, గొప్ప స్నేహభావం తనకు కనిపించాయన్నారు. ప్రస్తుతం భారత్‌లో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న 'గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో లులా పాల్గొన్నారు. దీనిపై ప్రధాని మోదీ ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. లులా పర్యటన ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యానికి కొత్త శక్తిని ఇచ్చిందని మోదీ వ్యాఖ్యానించారు.

టెక్నాలజీ అనుసంధానం

లాటిన్ అమెరికా దేశాల్లో భారత్‌కు బ్రెజిల్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. ఈ విషయాన్ని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. రాబోయే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 20 బిలియన్ డాలర్లకు పెంచాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. ఈ వాణిజ్యం కేవలం ఒక అంకె మాత్రమే కాదని ఆయన అన్నారు. ఇది రెండు దేశాల మధ్య ఉన్న నమ్మకానికి, మైత్రికి ప్రతీక అని అభివర్ణించారు. బ్రెజిల్‌లో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' ఏర్పాటు చేయనున్నారు. దీనిపై భారత్ ఎంతో ఉత్సాహంగా, చురుగ్గా పనిచేస్తోందని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. దీనితో పాటు మరికొన్ని కీలక ఆధునిక రంగాలపై ఇరు దేశాలు దృష్టి పెట్టాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సూపర్ కంప్యూటర్లు, సెమీకండక్టర్లు, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీల్లో సహకారాన్ని మరింతగా పెంచుకోనున్నారు. సాంకేతికత అందరికీ అందుబాటులో ఉండాలని ఇరు దేశాలు బలంగా నమ్ముతున్నాయి. ఆ సాంకేతికత ఉమ్మడి ప్రగతికి వారధిలా మారాలని నేతలు ఆకాంక్షించారు.

### అత్యున్నత శక్తుల కలయిక

సంయుక్త ప్రెస్‌మీట్‌లో బ్రెజిల్ అధ్యక్షుడు లులా ద సిల్వా మాట్లాడుతూ, "నా ప్రియ మిత్రుడు మోదీని మళ్లీ కలవడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ గొప్ప దేశానికి రావడం నాకు ఇది ఆరోసారి. ఇక్కడ నాకు దక్కిన గౌరవానికి అమితంగా సంతోషిస్తున్నాను. భారత్, బ్రెజిల్ దేశాల భేటీ సాధారణమైనది కాదు. ఇదొక అత్యున్నత శక్తుల కలయిక. మనం గ్లోబల్ సౌత్‌లో కేవలం రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలు మాత్రమే కాదు. ఒకటి 'డిజిటల్ సూపర్ పవర్' (భారత్), ఇంకోటి 'పునరుత్పాదక ఇంధన సూపర్ పవర్' (బ్రెజిల్). మన రెండు దేశాలు అపారమైన జీవ, సాంస్కృతిక వైవిధ్యానికి కేంద్రాలు. ప్రపంచ శాంతిని, బహుపాక్షిక విధానాలను రెండు దేశాలు బలంగా విశ్వసిస్తాయి" అని లులా పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న సమన్వయం, పరస్పర విశ్వాసానికి ఈ పర్యటనలు అద్దం పడుతున్నాయని ఆయన అన్నారు. మారుతున్న భౌగోళిక రాజకీయాల నేపథ్యంలో భారత్, బ్రెజిల్ పాత్ర చాలా కీలకమని లులా స్పష్టం చేశారు. "ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అస్థిరమైన పరిస్థితులు నెలకొన్నాయి. ఇలాంటి సమయంలో రెండు దేశాలు వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసుకోవాలి. ఐక్యరాజ్యసమితి, డబ్ల్యూటీవో, జీ20 వంటి అంతర్జాతీయ వేదికలపై భారత్, బ్రెజిల్ గొంతుకలు ఎంతో కీలకం. అంతర్జాతీయ చట్టాలకు లోబడి, మరింత న్యాయబద్ధమైన, శాంతియుతమైన బహుపాక్షిక ప్రపంచాన్ని నిర్మించడంలో మనమే ప్రధాన భాగస్వాములం" అని ఆయన ఉద్ఘాటించారు.

# పవన్ కల్యాణ్ చొరవతో కొణిదెల గ్రామానికి మహర్దశ

మొదటి పేజీ తరువాయి

2019 ఎన్నికల ప్రచార సమయంలో తన ఇంటి పేరుతో ఉన్న కొణిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం, గత ఏడాది నియోజకవర్గ పర్యటనలో రూ. 50 లక్షల విరాళం అందజేశారు. గ్రామస్థుల ప్రధాన సమస్య అయిన తాగునీటి ఎద్దడిని అధికారులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా, ఆ నిధులతో 90,000 లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకు నిర్మించాలని సూచించారు. ఈ ట్యాంకు ద్వారా గ్రామంలోని సుమారు 2,000 మందికి రక్షిత తాగునీరు అందనుంది. వేసవికి ముందే నిర్మాణం పూర్తి కావడం పట్ల పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేస్తూ, అధికారులను అభినందించినట్లు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ ట్యాంకుతో పాటు ప్రభుత్వ పథకాల ద్వారా సుమారు రూ. 6 కోట్లకు



పైగా నిధులను గ్రామానికి మళ్లించారు. 'పల్లెపండగ 1.0' కింద రూ. 20 లక్షలతో మూడు అంతర్గత రహదారులు పూర్తి కాగా, 'పల్లెపండగ 2.0'లో రూ. 45 లక్షలతో ఏడు సీసీ రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయి. గ్రామీణ రహదారి అభివృద్ధి సబ్ ప్లాన్ కింద కొణిదెల జిల్లా పరిషత్ స్కూల్ నుంచి లక్ష్మాపురం వరకు 5 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 4 కోట్లు, ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి గ్రామానికి రహదారి పునరుద్ధరణకు రూ. 45 లక్షలు మంజూరు చేయించారు. వీటితో పాటు గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు 4 గోకులాలు, గృహ నిర్మాణ శాఖ ద్వారా 19 ఇళ్లు, నీటితొట్టెలు నిర్మించారు. ఉపాధి హామీ పథకం కింద రైతుల కోసం 49 ఫీడర్ ఛానల్స్‌ను అభివృద్ధి చేయడంతో పాటు, రెండు మైనర్ కాలువల పునరుద్ధరణ, మూడు కమ్యూనిటీ చెక్ డ్యామ్‌ల మరమ్మతులు కూడా పూర్తి చేశారు. ఇచ్చిన హామీ మేరకు గ్రామస్థులు కోరిన ప్రతి పనిని చేపడుతూ, కొణిదెల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం తన ప్రకటనలో పేర్కొంది.

# ప్రసాద్ ' పనుల్లో జాప్యం - సింహాచలంలో భక్తులకు తప్పని ఇబ్బందులు

### త్వరలో సింహాద్రి అప్పన్న చందనోత్సవం - ఇంకా కొనసాగుతున్న పనులు

### పూర్తయిన నిర్మాణాన్ని అప్పగించాలని కోరుతున్న దేవస్థానం

సింహాచలం అప్పన్న దేవస్థానంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలోని చేపట్టిన పనులు ప్రసాద్ పథకం పనులు ఇంకా పలు దశల్లోనే కొనసాగుతున్నాయి. అయితే చందనోత్సవం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈ పనులు మరొకసారి చర్చనీయాంశమయ్యాయి. 30వ తేదీన చందనోత్సవం రోజున గోడ కూలి ఏడుగురు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో కొన్ని నెలల పాటు పనులు నిలిచిపోయాయి. అయితే గుత్తేదారును బ్లాక్ లిస్టులో పెట్టి కొత్తవారికి పనులను అప్పగించడం గమనార్హం. ఏప్రిల్ 20వ తేదీన జరిగేటటువంటి చందనోత్సవం కంటే ముందుగానే పూర్తయిన నిర్మాణాలేమైతే ఉన్నాయో వాటిని అప్పగించాల్సిందిగా దేవస్థాన అధికారులు ఇప్పటికే పర్యాటక శాఖను కోరుతున్నారు. ప్రసాద్ పనుల్లో అంతులేని జాప్యం: ప్రధానంగా ఎన్టీఆర్ ఘాట్ సమీపంలో వ్యూపాయింట్ నిర్మిస్తున్నప్పటికీ రూ.5.40 కోట్ల వ్యయంతో సింహగిరి రెండో ఘాట్ రోడ్డు ప్రవేశం వద్ద దాదాపు 4 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న బస్ కాంప్లెక్సు నిర్మాణం 80 శాతం పూర్తయింది. అదే విధంగా ఫుడ్ కోర్టులు, దుకాణాలు, టాయిలెట్ల నిర్మాణాలు చివరి దశలో ఉన్నాయి. మొత్తం రూ.4.78 కోట్ల వ్యయంతో కొండ దిగువన చేపట్టినటువంటి పుష్కరిణి సత్రం రెండు బ్లాకుల నిర్మాణం దాదాపుగా చివరి దశకు చేరింది. రూ. 11.20 కోట్లతో జీప్లస్ వన్ భవనం: అదే విధంగా రూ.3.80 కోట్ల వ్యయంతో గతంలో చేపట్టిన తొలిపావంచా, మెట్లమార్గం అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోవడం గమనార్హం. హిల్ టాప్ రహదారి మార్గంలో యాత్రికులు వేచి ఉండేందుకు రూ. 11.20 కోట్ల వ్యయంతో నిర్మించిన జీప్లస్ వన్ భవనం పూర్తయింది. ప్రస్తుతం దీనికి ఇంకా తుదిమెరుగులు దిద్దాల్సి ఉంది. నృసింహ మండపంలో 500 మంది కూర్చునే విధంగా నిర్మిస్తున్నటువంటి యాంపీ థియేటర్ పనులు మాత్రం ఇంకా మిగిలే ఉన్నాయి. ముఖ్యంగా ఉత్తరగోపురం ఎదురుగా పాత కల్యాణోత్సవ ప్రాంగణంలో వార్షిక కల్యాణాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అంతేకాకుండా సింహగిరిపై రూ. 5.60 కోట్ల వ్యయంతో చేపట్టిన దుకాణ సముదాయ నిర్మాణం ఇప్పటికే పూర్తయ్యాయి. అయితే ప్రస్తుతం దీన్ని వ్యాపారులకు అప్పజెప్పి వినియోగంలోనికి తీసుకొచ్చారు. అదే రీతిలో దక్షిణ వైపున సింహాచల దేవస్థానం ఆధ్వర్యంలో మెట్ల నిర్మాణాన్ని ఇంకా జరగాల్సి ఉంది.సింహాచలం దేవస్థానంలో రూ. 3.46 కోట్ల వ్యయంతో చేపట్టిన పర్యాటక సమాచార భవనం, ఫుడ్ కోర్టులు, సోలార్ విద్యుత్తు ప్లాంటు నిర్మాణాలపై దేవాదాయ శాఖ కమిషనర్ కొన్ని అభ్యంతరాలను చెప్పినప్పటికీ అప్పటి ఇంజినీరింగ్ అధికారులు మాత్రం కొనసాగించారు. ప్రారంభం కాని యాగశాల: అంతేకాకుండా రూ. 7.70 కోట్లతో చేపట్టిన వివధ పనుల్లో కొన్ని పనులు ఇంకా ప్రారంభమే కాకపోవడం ఆశ్చర్యకరం. ప్రధానంగా త్రిపురాంతక స్వామి ఆలయం క్యూ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తయింది. ఇది అప్పగించినట్లయితే చందనోత్సవం రోజు భక్తుల కోసం క్యూ లైన్లను ఇక్కడే ఏర్పాటు చేయాల్సి ఉంది. ఆలయంలో ఎలివేటర్, పార్కింగ్ ప్రాంగణాలను ఇంకా ప్రారంభించనేలేదు. దేవస్థాన ప్రాంగణంలో నిర్మించవలసిన యాగశాల ఇంతవరకు ప్రారంభమే కాలేదు. ఇవి మాత్రమే కాకుండా రూ.3.75 కోట్ల వ్యయంతో పాన్ ప్రాంత అభివృద్ధి, ఆరు ఎలక్ట్రిక్ మినీ వ్యాన్లు, డిజిటల్ సూచిక బోర్డులు, బ్యాగేజీ స్క్రీనింగ్, సెక్యూరిటీ వ్యవస్థ, మెటల్ డిటెక్టర్లు, తదితర సదుపాయాలను కల్పించాల్సి ఉన్నది. దీనికితోడు ఇటీవల ఇంజినీరింగ్ అధికారుతో సమీక్షను నిర్వహించిన ఈవో వెంకటరావు పూర్తయిన నిర్మాణాలు ఏమైతే ఉన్నాయో వాటిని దేవస్థానానికి తక్షణమే సమర్పించాల్సిందిగా కోరారు. ప్రసాద్ పథకం వివరాలిలా! ప్రసాదం పథకానికి సంబంధించిన వివరాలను

# శిక్షణ పూర్తి అయిన వార్డు సభ్యులకు సర్టిఫికెట్ల ప్రధానం





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మండల కార్యాలయంలో ఐదు రోజులుగా నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా శనివారం చివరి రోజు ఎంపీడీఓ బాలశంకర్ చేతులమీదుగా శిక్షణ తీసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమం శనివారంతో విజయవంతంగా పూర్తయిన సందర్భంగా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఉషాకిరణ్, సూపర్డెంట్ జంగయ్య, శిక్షణ అధికారులు రాజ్ కుమార్, సంపత్, పరాన్, వివిధ అధికారులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కోనేటి రాయుని సేవకై....కోనేరు పునర్నిర్మాణం





**విజేత మామడ:** వందల ఏళ్ల పురాతన చరిత్ర కలిగిన పొనకంటి వెంకన్న ఆలయ కోనేరు మళ్ళీ స్వామి వారి ఆలయ జలభిషేక సేవకై పున:ప్రారంభమవుతున్నది. వివరాల్లోకి వెళితే..... మండలం లోని పొన్కల్ గ్రామ ప్రాచీన గోదాసమేత మహాలక్ష్మి వెంకటేశ్వరాలయ కోనేరు ఇరవయ్యేళ్ల క్రితం అనివార్య కారణాలవలన పూడ్చివేయడం జరిగింది.గ్రామస్తులంతా కలిసి గత సంవత్సరం రోజున కోనేటిని తిరిగి పూడిక తీసి యధావిధిగా పునర్నిర్మాణం చేశారు. శుక్రవారం నుండి కోనేరును శుభ్రం చేసి ఈ నెల ఇరవైయేడు నుండి స్వామి వారి నిత్యసేవలకై వాడుకలోకి తేవడం జరుగుతుందని గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ తెలయజేశారు. ఆలయ ప్రధానార్చకులు మరింగంటి రామచంద్రాచార్యులు మాట్లాడుతూ వచ్చేనెల చివరి వారం నుండి పొనకంటి వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్న నేపథ్యం లో స్వామివారికి ప్రీతిపాత్రమైన పుష్కరిణీ (కోనేరు) తిరిగి ప్రారంభం కావడం ఆనందదాయకమని,గోదావరి నీళ్లతో సంప్రోక్షణ చేసి ప్రారంభిస్తామని హర్షం వ్యక్తం చేశారు. కోనేరు పున: ప్రారంభానికి భక్తులు,గ్రామస్తులు ఉత్సాహంగా పనిచేస్తూ కోనేటి నీటిని శుభ్రం చేస్తున్నారు.

# రామోజీపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా అన్నప్రాసన--సీమంతం కార్యక్రమాలు



**విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ మండలం రామోజీపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం అన్నప్రాసన, సీమంతం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.. చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు, గర్భిణీ స్త్రీల శ్రేయస్సు లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టగా తల్లులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమానికి అంగన్‌వాడీ సూపర్వైజర్ శ్రీశైల హాజరై మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. వార్డ్ సభ్యులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని అభినందించారు.ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించగా, గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించి ఆశీర్వదించారు. పిల్లల తల్లులు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగాపాల్గొన్నారు.అనంతరం ఏఎల్ఎంసీ కమిటీని సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. అంగన్‌వాడీ విధి నియమాలను పరిశీలించడం, కేంద్రం పనితీరును పర్యవేక్షించడం వంటి బాధ్యతలను ఈ కమిటీ వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కవిత, హేమలత గ్రామస్తులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**సర్పంచ్ ఎలుకపెల్లి రమేష్**





**విజేత ,గణపురం :** గణపురం మండలం అప్పయ్య పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎలకపల్లి రమేష్ గ్రామంలోని మురికి కాలువలలో మురికి నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన, దోమలు ఎక్కువ సంఖ్యలో ఉండి రోగాలను కలుగజేస్తాయని గ్రామ ప్రజలకు ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఎలాంటి దోమల వల్ల అనారోగ్యబారిన పడకుండా ఉంటామని గ్రామ ప్రజలకు తెలియజేశారు. దోమల నివారణకు గ్రామంలోని మురికి కాలువలలో ఆయిల్ బాల్ ను సర్పంచ్ వేయడం జరిగింది. మురికి కాల్వలో దుర్వాసన రాకుండా ఉండేందుకు గ్రామంలోని పరిసరాలలో బ్లీచింగ్ పౌడర్ చెల్లించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని ప్రజలు ప్రతి ఒక్కరూ ఇంటి పన్నును సకాలంలో చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాకేష్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలి



**ఎంపీడీవో శివ కృష్ణ**





**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట ప్రాథమిక ఉన్నత పాఠశాలల పీటీమ్ పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి మండల అభివృద్ధి అధికారి శివకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన బాగుంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు అందరు ప్రభుత్వ పాఠశాలలోని చదివించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన చేయడమే కాకుండా ఉచిత పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం తో పాటు అనేక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు మూడవ తరగతి విద్యార్థుల కోసం అచ్చంపేట ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ఎల్ఎక్స్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు విద్యార్థుల తోడ్పాటు అవసరమని ఆయన అన్నారు. సర్పంచ్ లక్ష్మయ్య సార్ ఉపాధ్యాయ వృత్తిని రావడం సంతోషకరమని పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేయాలని ఆయన అన్నారు.అనంతరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల లాల్ సింగ్ మాట్లాడుతూ గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు దాతల సహాయముతో అచ్చంపేట్ పాఠశాలలో ఒక తరగతి గది నిర్మాణం పూర్తి చేయడం జరిగింది అలాగే జిల్లా కలెక్టర్ చొరవతో రెండు తరగతి గదులను నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. మూడో తరగతి, ఐదవ తరగతి విద్యార్థుల యొక్క ప్రతిభను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య సీఆర్పీలు బి శ్రీధర్ కుమార్, ఎం వరలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు జోసఫ్ రత్నాకర్, సంతోష్ కుమార్, రమాదేవ

# బాన్సువాడ బంద్ ప్రశాంతం

**స్వచ్ఛందంగా వాణిజ్య, వ్యాపార సముదాయాలు మూసివేత**

**మతద్వేషాలకు ప్రశాంతతకు భంగం కలిగిస్తే ఎంతటి వారనైనా ఉపేక్షించలేదు**

**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**



**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని తాడ్ కోల్ చౌరస్తా రిలయన్స్ మార్కెట్ సముదాయం లో సేల్స్ గర్ల్స్ పై ఓ వర్గానికి చెందిన వ్యక్తి అసభ్య పదజాలం తో దూషించడమే కాకుండా భక్తి గీతాలను ఎందుకు ఆ పెట్టావంటూ వాటిని ఆపివేయాలని హెచ్చరిస్తూ సేల్స్ గర్ల్స్ ను వీడియో తీయడం పట్ల ఈ విషయంపై షాప్ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఒకేసారి రెండు వర్గాల మధ్య ఉద్రిక్తత చేసుకుంది అర్ధరాత్రి నుంచి బాన్సువాడ పట్టణం లో రెండు వర్గాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఓవర్గంపై మరో వర్గం రాళ్లు దువ్వడం పట్ల పోలీసులకు సైతం గాయాలు అయ్యాయి. దీనిని నిరసిస్తూ హిందూ సంఘాలు శనివారం బాన్సువాడ బంద్ కు పిలుపునిచ్చారు. బంద్ పిలుపు మేరకు బాన్సువాడ పట్టణం స్వచ్ఛందంగా వ్యాపార వాణిజ్య సంస్థలు మూతపడ్డాయి. పెట్రోల్ బంకులు పనిచేయలేదు. కొన్ని విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బందు పాటించాయి. బందు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర బాన్సువాడ లోనే మకాం వేసి ఎప్పటికప్పుడు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. బాన్సువాడ పట్టణంలో 12 చోట్ల పోలీస్ టికెట్లను ఏర్పాటు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. రిలయన్స్ మార్కెట్లో సేల్స్ గర్ల్స్ పై అసభ్య పదజాలంతో దూషించిన వ్యక్తిపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర వెల్లడించారు. శనివారం ఉదయం బాన్సువాడ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడారు. శుక్రవారం రాత్రి జరిగిన సంఘటన తీవ్రంగా పరిగణిస్తున్నామని దీంట్లో 42 మందిని గుర్తించామని వారిపై కేసులు నమ?

# గురునానక్ విద్య సంస్థలలో జాతీయ స్థాయిలో ఎఐ సమ్మిట్ -2026

**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం సమీపంలోని గురునానక్ విద్య సంస్థలో ఇంజనీరింగ్ విద్యార్థులలో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్), నూతన ఆవిష్కరణలు, పరిశోధనలను ప్రోత్సహించే దిశగా విద్యార్థులు, పరిశోధకులకు తమ వినూత్న ఆలోచనలు, కొత్త పరిశోధనా ఫలితాలు, ఎఐ రంగంలోని స్టార్టప్ అవకాశాలను పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, స్టార్టప్ ఎక్స్‌పో ద్వారా వేదికను కల్పించడం, యూజి, పిజి విద్యార్థుల కోసం జాతీయ స్థాయిలో ఏఐ సమ్మిట్ ను నిర్వహించారు. ఈ సమ్మిట్‌లో వివిధ విద్యాసంస్థలు, రాష్ట్రాల నుండి 200కి పైగా బృందాలు, 600కు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా గోపాలకృష్ణ కుప్పుస్వామి (సహ వ్యవస్థాపకులు, కాగ్నిడ ఎఐ, హైదరాబాద్) పాల్గొని ఎఐ ఆధారిత వ్యాపారాలు, పరిశ్రమల మార్పుపై ప్రసంగిస్తూ... విద్యార్థులు తమ రంగ నైపుణ్యాన్ని ఎఐ సామర్థ్యాలతో కలిపి విస్తృత స్థాయిలో స్టార్టప్‌లు నిర్మించాలని, సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా మారుతూ ఉండాలని సూచించారు. గౌరవ అతిథిగా డా.ప్రవీణ్ గొర్ల (ప్రిన్సిపల్ రీసెర్చ్, విశ్వం.ఎఐ, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు, స్వేచ్ఛ తెలంగాణ) పాల్గొని జనరేటివ్ ఐ, ఓపెన్ ఎఐ పరిశోధనలపై ప్రసంగించారు. విద్యాసంస్థల వైస్ చైర్మన్ గురునానక్ యూనివర్సిటీ ఛాన్సలర్ సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ




Address by Chief Guest Gopala Krishna Kuppuswamy Co-Founder of Cognida.ai Hyderabad to students and faculty of Guru Nanak Institutions on the occasion of AI Summit held in the campus

సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ... ఎఐ ప్రాముఖ్యత గురుంచి ప్రసంగించారు. విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్, గురునానక్ యూనివర్సిటీ ఉపకులపతి డా.హెచ్.ఎస్. సైనీ ఎఐ పరిశోధనలపై సంక్షిప్తంగా వివరించారు. అనంతరం విజేతలకు అతిథులు బహుమతుల ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో డా.శ్రీనాథ రెడ్డి, డైరెక్టర్, డా.రిషి సయాల్ అసోసియేట్ డైరెక్టర్, ఎస్.మధు, వాల్యూయేటర్లుగా వి.కిషోర్ (ప్రాజెక్ట్ మేనేజర్, విప్రో టెక్నాలజీ), డా.రామకృష్ణ (ప్రొఫెసర్, సిబిఐటీ), డా.టి.మమత తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి



**సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మరాదు**

**నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య**




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అన్నీ మతాల పండుగలను ప్రతీ ఒక్కరూ శాంతి యుతం గా నిర్వహించుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్నీ మతాల పెద్దలతో పోలీస్ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ హాల్ లో శనివారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పుడు రాబోయేటటువంటి ఉగాది, హోలీ, రంజాన్ మాసాలను దృష్టిలో పెట్టుకొని ఈ శాంతి కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్టు కమిషనర్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభం కావడంతో శాంతిభద్రతల పరిరక్షణ కోసం హిందూ, ముస్లిం మత పెద్దలు, ఇతర సామాజిక ప్రతినిధుల తో జిల్లా గంగా-జమునా తెహజీబ్‌కు ప్రతీక అని, అన్ని మతాల వారు సోదరభావంతో ఉండాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో మసీదుల వద్ద ప్రార్థనల సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన భద్రత, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పుకార్లను నమ్మవద్దని సూచించారు. ఈ పండుగ వేళ అందరూ శాంతియుతంగా సహకరించాలని కోరారు. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన సంబంధిత పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించాలని లేదా డయల్ 100 ను సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ శాంతి కమిటీ సమావేశంలో పాల్గొన్న మత పెద్దల మాటను మీ కాలనీలలో ఉండే ప్రజలు వింటారని, మీరు తెలిపే ప్రతి విషయము సమ్యమానంగా ఉండే విధంగా తెలియజేయాలని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల కోసం తీసుకుంటున్న ఇతర చర్యల గురించి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ(అడ్మిన్) జి. బస్వా రెడ్డి, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్, ట్రాఫిక్ ఏసిపిలు ప్రకాష్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, సిఐలు, జిల్లా లోని అన్ని మతాల మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె నుంచి పట్నం దాకా బీసీలదే సత్తా

**62 శాతం మున్సిపల్ పీఠాలు బీసీల కైవసం**

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్**



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక రాజకీయ సునామీ కొనసాగుతోందని, పల్లెల్లోనే కాకుండా పట్టణాల్లోనూ బీసీలు తమ రాజకీయ సత్తా చాటారని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో బీసీలకు ఏకంగా 62 శాతం పదవులు దక్కడం బీసీల సుదీర్ఘ పోరాట ఫలితమేనని ఆయన అభివర్ణించారు. పంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచులుగా 53 శాతం మంది బీసీలు ఎన్నిక కాగా, మున్సిపల్ ఎన్నికల్లో ఆ సంఖ్య 61 శాతానికి పెరగడం బీసీలలో పెరుగుతున్న రాజకీయ చైతన్యానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 మున్సిపాలిటీల్లో రిజర్వేషన్ల ద్వారా, మరో 31 జనరల్ స్థానాల్లోనూ బీసీలు చైర్మన్లుగా గెలుపొందడం చారిత్రాత్మక విజయమన్నారు. మొత్తం 66 మంది బీసీలు చైర్మన్ పీఠాలను అలంకరించారని, ఇందులో కాంగ్రెస్ నుండి 52 మంది, బీఆర్ఎస్ నుండి 11 మంది, బీజేపీ నుండి ఒకరు, ఇతరులు ఇద్దరు ఉన్నారని మహేందర్ గౌడ్ వివరించారు. బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు మహేందర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ మేయర్ వంటి జనరల్ స్థానంలో బీసీ మహిళకు అవకాశం కల్పించిన టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పై ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. సీఎం రేవంత్ రెడ్డి తన సొంత జిల్లాలో 18 మున్సిపల్ పీఠాలకు గాను 16 స్థానాలను బీసీలకే కేటాయించడం హర్షనీయమన్నారు. అయితే ఖమ్మం జిల్లాలో మాత్రం మంత్రులు బీసీ రిజర్వేషన్ ఉన్న ఇల్లందు మినహా మిగిలిన అన్నిచోట్ల ఆధిపత్య అగ్రకులాలకే పెద్దపీట వేయడం అత్యంత బాధాకరమని విమర్శించారు. తాము ఎన్నడూ ఓసీలను కించపరచలేదని, కేవలం బీసీల వాటాను మాత్రమే డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. జనరల్ స్థానాలు అంటే అది కేవలం రెడ్డి, రావులకు రిజర్వ్ చేసిన స్థానాలు కావని, అందులో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కూడా సమాన హక్కు ఉంటుందని మహేందర్ గౌడ్ ఉద్ఘాటించారు. ఎన్నిసార్లు ఎన్నికలు నిర్వహించిన, 42 శాతం రిజర్వేషన్లను సాధించేవరకు పోరాటం ఆగదని మహేందర్ గౌడ్ స్పష్టం చేశారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో మాదిరిగానే..త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ బీసీలంతా పార్టీలకతీతంగా ఏకమై..బీసీల ఓటు..బీసీలకు వేసుకుని..సోదర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను కలుపుకొని ఎంపీపీ, జడ్పీ చైర్మన్ స్థానాలను 90 శాతం కైవసం చేసుకొని, బీసీల రాజ్యాధికారానికి పునాదులు వేయాలని మహేందర్ గౌడ్ బీసీ సమాజానికి పిలుపునిచ్చారు.

# దాట్ల హైస్కూల్ లో పి టి ఎం, క్రాఫ్ట్ డే, అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం





ఎస్ ఎస్ సి విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదవాలి:హెచ్ ఎం కొమ్మవరపు కృష్ణయ్య

**విజేత ఖమ్మం :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్య అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం, క్రాఫ్ట్ డే, అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం అంగరంగ వైభోగంగా జరిగింది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఎస్ ఎస్ సి విద్యార్థులను, తల్లి దండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి ఇంకా ఇరవై ఒక రోజులు మాత్రమే ఉన్నందున ఇప్పటి నుండి సమయం దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక బద్దంగా, క్రమశిక్షణతో చదవాల్సిన అవసరం ఉందని తద్వారా మంచి ఫలితాలు సాధించ వచ్చని వివరిస్తూ, క్రాఫ్ట్ డే ఉద్దేశించి మాట్లాడుతూ క్రాఫ్ట్ టీచర్ మాధవి పిల్లలచే అద్భుతమైన కళాఖండాలను తయారు చేయించడం, పిల్లలతో మమేకం కావడం, వారి ప్రతిభకు నిదర్శనం అని, నో కాస్ట్ లో కాస్ట్ తో క్రాఫ్ట్ అద్భుతంగా చేయడం మేడం కే చెల్లుతుంది అని కొనియాడారు. అనంతరం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం గురించి మాట్లాడుతూ మన అమ్మ భాష అయిన తెలుగు భాషను కాపాడాల్సిన అవసరం ఉందని, పరభాష ను గౌరవిస్తూ మన భాష, సంస్కృతి ని, గొప్పతనాన్ని ఎల్లవేళలా ప్రపంచ దశదిశల చాటాలని, మాతృ భాష నైపుణ్యం ఉంటే ఏ విషయం లో అయినా పరిజ్ఞానం పొంది మంచి స్థాయిలో ఎదగొచ్చని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంస్కృతి కార్యక్రమం లో తమ ప్రతిభ చాటారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, స్వప్న, రమేష్, ప్రేమ్ కుమార్, రామయ్య, సాయి కుమార్, రోషిణి, యాకస్వామి, మాధవి, రిషిత, విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో “రైతుబడి అగ్రి షో”లో భూపాలపల్లి రైతుల సందర్శన




**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** శనివారం భూపాలపల్లి, కాటారం డివిజన్ పరిధిలో ఉద్యాన పంటలను సాగు చేస్తున్న రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించే లక్ష్యంతో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎ. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో 50 మంది రైతులను హైదరాబాద్‌లో జరుగుతున్న “రైతుబడి అగ్రి షో”కు తీసుకువెళ్లారు. ఈ అగ్రి షోలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను రైతులు సందర్శించి, వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న ఆధునిక పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ విధానాలపై అవగాహన పొందారు. ముఖ్యంగా వ్యవసాయంలో డ్రోన్స్ వినియోగం, ఆధునిక టెక్నాలజీ, స్మార్ట్ ఇరిగేషన్ సిస్టమ్స్, విత్తనాలు ఎంపిక, ఎరువుల వినియోగ విధానాలు, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే సాంకేతిక పద్ధతులను పరిశీలించారు. వ్యవసాయంలో వినియోగిస్తున్న వివిధ యంత్రాలు, పరికరాలు, పంట సంరక్షణలో ఉపయోగించే డ్రోన్లు, విత్తన కంపెనీల ప్రదర్శనలు రైతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రైతులు నూతన సాంకేతికతను తమ పంటల్లో అమలు చేయాలనే ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎ. సునీల్ కుమార్ మాట్లాడుతూ, రైతులు ఆధునిక సాంకేతికతను అవలంబిస్తే తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఇలాంటి అగ్రి షోలలో పాల్గొనడం రైతులకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాదేవ పూర్ ఉద్యాన అధికారి వై. మణి, విస్తరణ అధికారి రామ్ దాస్, వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల బకాయిలు చెల్లించండి



ఈ23 నుండి పెన్షనర్ల దీక్షలు ఎస్జిపిఏటి

**విజేత ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు సత్వరం చెల్లించాలని, రానున్న రాష్ట్ర బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించటం ద్వారా పెన్షనర్ల వరుస మరణాలకు ముగింపు పలకాలని ఎస్జిపిఏటి నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శనివారం కృషిభవన్ లో జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షతన జరిగిన ఎస్జిపిఏటి ముఖ్యకార్యకర్తల సమావేశంలో పెన్షనర్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లిప్త వైఖరి కారణంగా పెన్షనర్లు ఉద్యమించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కార్యదర్శి విమేరిఏసుపాదం విమర్శించారు. జిల్లాకలెక్టర్ కార్యాలయం వద్దగల ధర్నాచౌక్ లో ఈనెల 23 నుండి 26 వరకు జరిగే పెన్షనర్ల రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని పెన్షనర్లను జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య కోరారు. నగదు రహిత వైద్యం అందించాలని, పెండింగ్ డిఏలను మంజూరు చేసి పెన్షనర్లకు ఏకమొత్తంగా చెల్లించాలని, వెల్ నెస్ సెంటర్లలో వసతులు మెరుగుపరచి మెరుగైన సేవలు అందుబాటులోనికి తీసుకొని రావాలని,పిఆర్సిని సత్వరం ప్రకటించాలని, మార్కెట్ కమిటీలు మరియు గ్రంధాలయ సంస్థలలో పనిచేసిన పెన్షనర్లకు ట్రెజరీ ద్వారా పెన్షన్లు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం కోరుతున్నదని జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య తెలిపారు. సమావేశంలో గౌస్, నారాయణరావు, మైసయ్య, వెంకట్రామయ్య,సరోజిని ల మరణం పట్ల విచారం వ్యక్తం చేసి, సంతాపసూచకంగా మౌనం పాటించింది. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, ఉపాధ్యక్షులు పెదమళ్ళసత్యనారాయణ, ఊడుగు వెంకటేశ్వర్లు, జల్లా వెంకటేశ్వర్లు, తాడి అంజలి సీనియర్ పెన్షనర్లు దుగ్గినేని శ్రీనివాసరావు, కల్వకుంట్ల హనుమంతరావు, జిల్లా నాయకులు రాధాకృష్ణ మూర్తి, ప్రసాదరావు, మధుకర్ రెడ్డి,సుధాకర్,కంచుమర్తి పుల్లయ్య, హుస్సేన్, నాగరాజు, వెంకట్రామనర్సయ్య, కృష్ణయ్య, చీదిరాలవెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా నివారణకు ముందస్తు పరీక్షలే మార్గం





ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ రెహానాబేగం

గర్భిణిలు ముందస్తు పరీక్షల ద్వారా తలసేమియా రహిత సమాజాన్ని నిర్మించవచ్చు

వివాహానికి ముందు పరీక్షల ద్వారా ఈ వ్యాధి సంక్రమించకుండా అడ్డుకోవచ్చు

సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా అవగాహన ర్యాలీ

**విజేత ఖమ్మం :-** ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ద్వారానే తలసేమియా వ్యాధిని నివారించడం సాధ్యమవుతుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ రెహానాబేగం అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధిపై ఖమ్మంలో శనివారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమై పాత బస్టాండ్, ప్రభుత్వ ఆసుపత్రి వరకు సాగింది. ఈ ర్యాలీలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ ప్రతినిధులు, వైద్యులు, పులిపాటి కాలేజి ఆఫ్ నర్సింగ్, పులిపాటి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా డాక్టర్ రెహానా బేగం మాట్లాడుతూ**

తలసేమియా అనేది జన్యుపరంగా వచ్చే వ్యాధి అని, ఇది క్యారియర్ స్టేజ్‌లో ఉన్నప్పుడు తెలుసుకోవచ్చు అన్నారు. పిల్లల్లో ఈ వ్యాధి సోకినప్పుడు తీవ్ర రక్తహీనత, జాండిస్ వంటి సమస్యలు తలెత్తుతాయని, అస్తమానం రక్తం ఎక్కించడం వల్ల వారి జీవితకాలం తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హెచ్‌బీ ఎలక్ట్రోఫోరసిస్ (హెచ్‌బి ఎ--2) పరీక్ష ద్వారా దీనిని గుర్తించవచ్చన్నారు. ముఖ్యంగా గర్భిణిలు ముందస్తు పరీక్షలు చేయించుకోవడం ద్వారా తలసేమియా రహిత సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తలసేమియా బాధితులను జబ్బు పడిన వారుగా కాకుండా 'క్లినికల్లీ ఛాలెంజ్డ్' వ్యక్తులుగా చూడాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న ఏఐ, రోబోటిక్ టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ జీన్ ఎడిటింగ్ ద్వారా భవిష్యత్తులో ఈ వ్యాధిని పూర్తిగా నయంచేసే అవకాశం ఉందనే ఆశాభావం వ్యక్తం చేశారు. బాధితుల వెనుక ఉండి నడిపిస్తున్న తల్లిదండ్రులను ఆయన 'సైలెంట్ హీరోస్'గా అభివర్ణించారు. రక్తదానం చేయడం ద్వారా ఈ పిల్లల భవిష్యత్తుకు అండగా నిలవాలని కోరారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పిడియాట్రిక్ కార్యదర్శి డాక్టర్ సాయి భార్గవ్ మాట్లాడుతూ.. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు తరచుగా రక్త మార్పిడి అవసరమని, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని కోరారు. వివాహం చేసుకోబోయే వారు ముందస్తుగా క్యారియర్ పరీక్షలు చేయించుకుంటే, తర్వాతి తరానికి ఈ వ్యాధి సంక్రమించకుండా అడ్డుకోవచ్చని సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులతో కలిసి తలసేమియా రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు తలసేమియా నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు పి.అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, డాక్టర్ నరేష్, ప్రముఖులు మమత, అనురాధ, సంస్థ ప్రతినిధులు పి.పావని, ఉదయభాస్కర్, రవిచందర్, వంశీ కిరిటి, రక్తదాతలు వంశీ, నవీన్, చిన్నారులు, తల్లిదండ్రులు, పులిపాటి కాలేజి ఆఫ్ నర్సింగ్, పులిపాటి స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రెడ్ బుక్ డే సందర్భంగా అమెరికన్ సామ్రాజ్యవాదంపై సిపిఎం నేతలు ఘాటు విమర్శలు



**అక్షర విజేత, దుండిగల్ :-** సామాజిక న్యాయం సాధించాలంటే సోషలిజం మార్గమే సరైనదని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు పేర్కొన్నారు. “రెడ్ బుక్ డే” సందర్భంగా సిపిఎం పార్టీ బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రగతి నగర్ సుందరయ్య భవన్‌లో “బరితెగించిన అమెరికన్ సామ్రాజ్యవాదం” అనే పుస్తకంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం బాచుపల్లి మండల కార్యదర్శి బి. వెంకటరామయ్య మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా అమెరికన్ సామ్రాజ్యవాదం తన దురాగతాలను విస్తరిస్తోందని ఆరోపించారు. పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత వికృత రూపాన్ని ప్రపంచానికి చూపిస్తున్నదని ఆయన అన్నారు.అనంతరం జిల్లా కమిటీ సభ్యుడు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ, యునైటెడ్ స్టేట్స్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న డోనాల్డ్ ట్రంప్ నాయకత్వంలో ప్రపంచ దేశాలపై దాడులు, ఆంక్షలు, ఆర్థిక ఒత్తిడులు పెరుగుతున్నాయని విమర్శించారు. ఇజ్రాయెల్ కు మద్దతుగా పాలేస్టినే పై జరుగుతున్న దాడులు మానవ హక్కుల ఉల్లంఘనలకు నిదర్శనమని అన్నారు. గతంలో ఇరాక్ పై దాడులు జరిగినట్లే, ప్రస్తుతం ఇరాన్ పై కూడా ఒత్తిడులు పెరుగుతున్నాయని తెలిపారు.అమెరికా సుంకాల పేరుతో ప్రపంచ దేశాలను బెదిరిస్తున్నదని, మన దేశంపై కూడా హెచ్చరికలు జారీ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కాగా రష్యా , చైనా దేశాలు ధీటుగా స్పందిస్తున్నప్పటికీ, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని భారత ప్రభుత్వం ఈ అంశాలపై స్పష్టమైన వైఖరి ప్రకటించలేదని విమర్శించారు.అమెరికా సామ్రాజ్యవాదానికి తలొగ్గి దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టకూడదని, ప్రజలు చైతన్యవంతులై సామ్రాజ్యవాద దుశ్చర్యలను వ్యతిరేకించాలని నాయకులు పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం కోసం మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప శాఖ కార్యదర్శి బాల పేరుతో పాటు సిపిఎం నాయకులు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టిని తరలిస్తున్న లకాస పై చట్టపరమైన చర్యలు ఏవి....?.

**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఆదిభట్ల సర్కిల్ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని లకాస విల్లా ప్రాజెక్టులో సర్వేనెంబర్.297 నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇక్కడి నుండి అధ్య అపార్ట్మెంట్స్




పక్కన గల 300 సర్వే నెంబర్ లోకి గత కొన్ని రోజులుగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. తరలించిన మట్టిని జెసిపిల సహాయంతో చదును చేస్తున్నారు. దీనిపై స్థానికులు ప్రభుత్వ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేయగా మైనింగ్ ఆర్ఐ జ్యోతి చరవాణి ద్వారా సంప్రదించగా ఆమె మాట్లాడుతూ... మైనింగ్ డిపార్టుమెంటు నుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు అని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా మట్టిని తరలిస్తున్న లాకసా విల్లాస్ ప్రాజెక్టు పై చట్టరీత్యా వెంటనే చర్యలు తీసుకోవాలి అని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

# పురపాలక లీడర్ల కు రేషన్ డీలర్ల సన్మానం



**విజేత మామడ:** నిర్మల్ పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ చైర్మన్ అప్పాల కావ్య,వైస్ చైర్మన్ గా ఎన్నికైన గణేష్ చక్రవర్తి దంపతులను రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పతికె రాజేంధర్ ఆధ్వర్యం లో నిర్మల్ పట్టణ పరిధిలోని పలువురు రేషన్ డీలర్లు శనివారం రోజున మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల గుచ్చం అందించి అభినందించారు.నిర్మల్ పట్టణాన్ని మరింత అభివృద్ధిపథం లోకి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఇందులో పతికె రాజేందర్ తో పాటు ప్రధాన కార్యదర్శి షేక్ మౌలానా,గంగిశెట్టి శ్రీనివాస్, కోర్తికంటి లింగన్న,రాజు,పోల శ్రీనివాస్, రామాంజనేయ, తదితరులున్నారు.

# 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ

టీ ఎన్ జి ఓ స్ యూనియన్ ఖమ్మం జిల్లా




**విజేత ఖమ్మం :-** టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మరియు కార్యదర్శి కొనిదెన శ్రీనివాసరావు ఆదేశానుసారం, టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీ మరియు క్యాలెండర్‌ను జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు జి. జ్యోతి కి, అలాగే జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారిని మరియు సిబ్బందికి అందజేయడం జరిగింది.అదేవిధంగా జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎన్. విజయలక్ష్మి కి కూడా డైరీ మరియు క్యాలెండర్‌ను అందజేసి, వారి కార్యాలయ సిబ్బందికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి. అస్లాం ఖాన్, టౌన్ జాయింట్ సెక్రటరీ వేముల శంకర్, కార్యవర్గ సభ్యుడు కే. పవన్ కుమార్ పాల్గొన్నారు. అలాగే ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ వెల్ఫేర్ మరియు కార్పొరేషన్ శాఖల ఉద్యోగులు --- సూపరింటెండెంట్ వెక్కిరాల శ్రీనివాసరావు, మొహమ్మద్ రహీమొద్దిన్, జె. నరసింహారావు, రవి కిరణ్, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, కళ్యాణ్, యాకుబ్ పాషా, నవీన్, కొండల్ రావు, ఉత్తర కుమార్, రామకృష్ణ, రాజిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీ ప్రణాళికతో పదవ తరగతి పరీక్షలు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**విజేత మెదక్ :** మెదక్ జిల్లాలో నిర్వహించనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీ ప్రణాళికతో, ఎలాంటి లోపాలు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా చీఫ్ సూపరింటెండెంట్లు, విభాగాధిపతులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రశ్నపత్రాలను స్టోరేజ్ పాయింట్ నుండి పరీక్ష కేంద్రాలకు తరలించే సమయంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రశ్నపత్రాల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, నిర్దేశిత సమయానికి సురక్షితంగా పరీక్ష కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.




అలాగే పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి విద్యార్థిని పూర్తిస్థాయిలో తనిఖీ చేసిన అనంతరం మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. పరీక్షల మధ్య సమయం తగినంతగా ఉండటంతో విద్యార్థులు తదుపరి పరీక్షలకు సిద్ధం అయ్యేలా ఉపాధ్యాయులు అవసరమైన మార్గదర్శనం చేయాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణ, నిబంధనల పాటింపు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, పరీక్షల విభాగం అధికారి కరుణాకర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి, మండల విద్యాధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి ఎద్దడిని నివారించేందుకే పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులు

మొగుళ్లపల్లి సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్



**విజేత: జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** వేసవికాలం సమీపిస్తున్నందు వలన మంచినీటి కష్టాలు ప్రజల దరిచేరకుండా..ముందస్తు జాగ్రత్త చర్యలుగా..గ్రామంలో మంచినీటి పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను చేపట్టినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ దంపతులు అన్నారు. ఈ సందర్భంగా ఆమె శనివారం పాత్రికేయులతో మాట్లాడారు. తనను నమ్మి గెలిపించిన ప్రజలకు ఎలాంటి కష్టాలు రాకుండా చూసుకుంటానని, గ్రామంలో పైప్ లైన్ ల ద్వారా నిరంతరం గ్రామ ప్రజలకు మంచినీటి వసతిని కల్పిస్తానని, నిరంతరం శానిటేషన్ పనులను కొనసాగిస్తూ..గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతానని..గ్రామంలో విద్యుత్ బల్బుల వెలుగులతో విరాజిల్లేలా కృషి చేస్తానని, సైడ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, నిరుపేద కూలీలకు ఉపాధి హామీ పనులను కల్పించేందుకు కృషిచేసి..గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ..భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీస్సులు..మండల అధికారుల అండదండలు, గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో మొగుళ్లపల్లి గ్రామాన్ని మరో గంగాదేవి పల్లి గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆమె ఈ సందర్భంగా హామీనిచ్చారు.

# రెండు వారాల్లో డ్రంకన్ డ్రైవ్ కేసులు 134 నమోదు

పోలీసు కమిషనర్ సాయిచైతన్య



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఈ నెల 9 నుంచి 20వ తేది వరకు 134 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు పోలీసు కమిషనర్ సాయిచైతన్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ సరిహద్దులలో వాహనాల తనిఖీలు నిర్వహించి మొత్తం 134 కేసుల నమోదు చేయగా రూ.12,10,000 జరిమానా విధించగా వీరిలో 13 మందికి వారం రోజుల పాటు జైలు శిక్ష విధించినట్లు సీపీ వెల్లడించారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాదారులు వాహన పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని సీపీ తెలిపారు.

# నూతన కౌన్సిలర్ ను సన్మానించిన ఏఎన్ఎంలు అంగన్వాడీ టీచర్



**విజేత బెల్లంపల్లి :** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో పట్టణంలోని 33 కి చెందిన పోలు ఉమాదేవి శ్రీనివాస్ ఘనవిజయం సాధించారు. దానిలో భాగంగా 33 వార్డులోని అంగన్వాడి టీచర్,ఎఎన్ఎం లు పోలు ఉమాదేవి శ్రీనివాసు ను ఘనంగా శాలువాతో సత్కరించారు.తదనంతరం వారి చేతుల మీదుగా అంగన్వాడికీ వచ్చిన చిన్నపిల్లలకు బాలింతలకు కోడిగుడ్లు పిల్లలకు వస్త్రాలు పంపిణీ చేశారు. వార్డ్ అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పడుతు వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పద్మ, ఆయా భాగ్య, ఎఎన్ఎం స్వప్న, రూబీయ, ఆశ వర్కర్ రేణుక వార్డు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు....

# దమ్మాలపాటి శ్రీనివాస్ కుమార్తె వివాహా వేడుకకు హాజరైన మాజీ ఎంపీ నామ





**విజేత ఖమ్మం :-** ఏపీ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కుమార్తె మానస వివాహ వేడుక శనివారం నాడు హైదరాబాద్‌లోని హైటెక్స్ నందు ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, న్యాయవాదులు, రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నామ వెంట హైకోర్ట్ సీనియర్ న్యాయవాదులు బత్తుల గీత, గారపాటి సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

# పేద విద్యార్థులకు బ్యాగులు, యూనిఫార్ములు పంపిణీ

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కార్పొరేట్ సహకారం



**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ సర్కిల్ లోని దుండిగల్ తండా-1లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎంపీపీఎస్ కు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ. ఎలంజికల్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ విలువైన సహాయాన్ని అందించరు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల కోసం పాఠశాలను తమ సీఎస్ఆర్ ప్రాజెక్ట్‌కు ఎంపిక చేసి విద్యార్థుల అవసరాలను తీర్చడం పట్ల స్థానికులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు పాఠశాల బ్యాగులు, యూనిఫార్ములు, క్రీడా సామగ్రి వంటి అవసరమైన వస్తువులను అందజేశారు. ఈ సహాయం అందడంతో చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. సరైన వనరుల లేమితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు ఈ సహాయం పెద్ద ఊరటనిచ్చింది.సంస్థ చేపట్టిన ఈ సామాజిక బాధ్యత చర్య విద్యార్థుల విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించడమే కాకుండా, వారి ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తుందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. గ్రామ ప్రజలు కూడా సంస్థకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ ప్రొఫెషనల్ భీమ్ సింగ్, సిఎస్ఆర్ అడ్వైసర్ ప్రవీణ్ గడిలా పాల్గొన్నారు. సమాజ అభివృద్ధి పట్ల నిబద్ధతతో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగించాలని స్థానికులు ఆకాంక్షించారు.

# నేటి యువత క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలి

సీఎం కప్ -26 ఫైనల్స్, ఫ్రెండ్స్ కప్ టోర్నీని ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

కాసేపు బ్యాడ్మింటన్ ఆడి, ఆర్చరీలో బాణం ఎక్కుపెట్టి జోష్ నింపిన రామసహాయం.







**విజేత ఖమ్మం:-** నేటితరం యువత, ముఖ్యంగా విద్యార్థులు క్రీడల్లో మరింత ఆసక్తి చూపాలని, గెలుపోటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ ఆర్ కళాశాల మైదానంలో సీఎం కప్ -26 ఆర్చరీ, బ్యాడ్మింటన్ ఫైనల్స్ పోటీలను, అంతకుముందు సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో ఫ్రెండ్స్ కప్ - 26 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల కాసేపు బ్యాడ్మింటన్ ఆడి, ఆర్చరీలో బాణం ఎక్కుపెట్టి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు.

**ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ**

ఎంచుకున్న క్రీడలో ముమ్మర సాధన చేయాలని, ఉత్తమ క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ,అనేక చర్యలు చేపట్టారని, ఖమ్మంలో సింథటిక్ కోర్టు సిద్ధం కాబోతోందని తెలిపారు.

**నాకు క్రీడలంటే ఇష్టం- ఎంపీ**

గతంలో తాను అథ్లెటిక్స్ లో, క్రికెట్ లో, బ్యాడ్మింటన్ ఆటల్లో ఉత్సాహంగా పాల్గొనే వాడినని ఎంపీ రఘురాం రెడ్డి గుర్తు చేసుకున్నారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుందని, క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంపీ రఘురాం రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ఏసీపీ వెంకట్రావ్, రవి మారుత్, సారంగపాణి, కమర్తపు మురళి, కొప్పుల చంద్రశేఖర్, సిరిపురపు సుదర్శన్, ఉమ్మినేని కృష్ణ, మురళి, సాంబమూర్తి, పలువురు కోచ్ లు, పీఈటిలు, పీడీలు, తదితరులు పాల్గొన్నారు.

# పాపన్నపేటలో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం





**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని తెలుగు ఉపాధ్యాయులు అంజాగౌడ్- నాగరాజు- నర్సింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 'మాతృభాషలోనే మాట్లాడుకుందాం' అనే అంశంపై ఎలాంటి ఇతర భాషా పదాలు వాడకుండా తెలుగు లో ఉపన్యాస పోటీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ మాట్లాడుతూ మాతృభాషలోనే అన్ని రంగాలలో రాణిస్తారని ఇతర భాషలపై పట్టు సాధిస్తారని అన్నారు. గెలుపొందిన విజేతలకు నగదు తో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్ ,కృష్ణ కాంత్,యాదయ్య, నింగప్ప, వేణుగోపాల్ రెడ్డి, ఇందిర, పద్మ, లక్ష్మి ,రజిత, సుభాష్, శ్రీనివాస్ మహమూద్, ,నందిని తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్ట్రేషన్ స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ స్థలాన్ని పరిశీలించిన

కందుకూరు ఆర్ డి ఓ జగదీశ్వర్ రెడ్డి

మహేశ్వరం ఎమ్మార్వో చిన్న అప్పల నాయుడు



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల పరిధిలోని సిరిగిరిపురం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 71 లో ఇంటిగ్రేటెడ్ ఎస్ ఆర్ ఓ (సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్) కొరకు స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి కందుకూరు ఆర్ డి ఓ జగదీశ్వర్ రెడ్డి,మహేశ్వరం ఎమ్మార్వో చిన్న అప్పల నాయుడు, ఆర్ఐ రాజిరెడ్డి పలువురు అధికారులు స్థల పరిశీలన చేయడం జరిగింది.

# నెదునూరు గేట్ వద్ద పట్టుపడ్డ 10.61 కిలోల గంజాయి

కేసు నమోదు చేసి దర్యాప్తు

చేస్తున్న పోలీసులు

కందుకూర్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. సీతారాం



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు పోలీస్ స్టేషన్, ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. సీతారాం కి నెదునూరు గేట్ వద్ద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందింది.అందుకు వెంటనే పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని వారిని తనిఖీ చేయగా, వారి వద్ద గంజాయి ఉన్నట్లు గుర్తించబడింది. అనంతరం విధి ప్రకారం ఇద్దరు పంచులను పిలిపించి, వారి సమక్షంలో విచారణ నిర్వహించగా, ఆ వ్యక్తులు తమ వివరాలను క్రింది విధంగా తెలియజేశారు మల్లిశెట్టి దుర్గా మల్లికార్జున రాజు, తండ్రి: ఆదిబాబు, నివాసం: కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. స్వగ్రామం: కృష్ణాపురం గ్రామం, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.రామావత్ మోద మహేష్, తండ్రి: నిరంజన్, నివాసం: కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి, హైదరాబాద్. స్వగ్రామం: వి. మాడుగుల గ్రామం మండలం, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్. వారి వద్ద నుండి సుమారు 10.61 కిలోల గంజాయి మరియు 3 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు ఈ కేసులో గంజాయి సరఫరా చేసిన వ్యక్తి శాంతి పరారీలో ఉన్నాడు. అతనిని పట్టుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు చేయడం జరుగుతుందని ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె. సీతారాం తెలిపారు.

# కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్కు వైస్ చైర్పర్సన్ సన్మానం



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజనగర్ పట్టణ మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ బి. తిరుపతిని వైస్ చైర్పర్సన్ డా. కొత్తపల్లి అనిత, ఆమె భర్త డా. కొత్తపల్లి శ్రీనివాస్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్కు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారుల మెరుగుదల వంటి అంశాల్లో కమిషనర్ చేపడుతున్న చర్యలను అభినందిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి ప్రజా సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తామని తెలిపారు.

# ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు నాయకత్వంలో మారుతున్న గ్రామాల రూపురేఖలు

గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు గ్రామ పంచాయతీ భవనాల ప్రారంభోత్సవాలు






**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండల కేంద్రం సహా సిర్పూర్, పెద్ద టాక్లి, చిన్న టాక్లి, లింబూర్, ఇలేగావ్, మొఘ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా నిరంతర కృషి చేస్తామని తెలిపారు ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు

# ఆర్డీఓకు తిమ్మాపూర్ గ్రామ భూ బాధిత రైతులు వినతి

తమ భూమిని వేరొకరికి మార్చారంటూ ఆరోపణలు.

తమకు న్యాయం చేయాలని డిమాండ్.





**విజేత, ఇబ్రహీంపట్నం : -** రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన భూ బాధిత రైతులకు న్యాయం చేయాలని శనివారం కందుకూర్ ఆర్డీవో ను కలిసి వారి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ.. 1972లో ధరిధ్యరేఖ దిగువన ఉన్న, భూమిలేని దళిత నిరుపేదలకు సర్వే నెం.162, 38 లలో లావుణి పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఈ భూమి మెట్టభూమి కాగా, సరైన నీటి సౌకర్యం లేకపోవడంతో తరిపొడి పంటల మీద ఆధార పడినా మాకు నష్టలే మిగిలేవని తెలిపారు. మా పొలాలకు సరిగ్గా దారులు లేకపోవడం వల్ల మేము కొంచము అడపదడపగా వేల్లెవాలమని, దీనిని అదునుగా తీసుకోని, భూ బదలాయింపు జరిగిందా లేదా అని విచారణ కూడా చేయకుండా, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల చట్టానికి విరుద్ధంగా అక్రమంగా పట్టా పాస్ బుక్స్ అధికారులు అవ్వడం జరిగిందన్నారు. అధికారులతో కుమ్మక్కై నిజమైన పట్టాదారులను పేర్లు కాస్తూ, పట్టా కాలాల నుండి ఎలాంటి ఆధారాలు లేకుండా చట్టానికి విరుద్ధంగా కొంతమంది వారి పేరుపైన లావుణి పట్టా పాస్ బుక్ చేసుకున్నారు. అదేవిధంగా మరికొంత మంది పట్టాదారులతో సంబంధం లేకుండా కాస్తూ కాలాలలో వారి పేరు వ్రాయించుకోవడం జరిగింది. 21 మరికొంత మంది పట్టా పాస్ బుక్ భూమిపై పోర్జరీ పేపర్లు సృష్టించిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోని, 1972లో పట్టా సర్టిఫికేట్, 1980లో ఆర్ఓఆర్, 1990లో ఆర్ఓఆర్, మాదే పట్టా టైటిల్ దీనిని అధికారుల ద్వారా తహసిల్దార్ కార్యాలయంలో రికార్డును చెక్ చేసుకొని మా భూమికి నష్టపరిహారం ఇవ్వగలరని విన్నపించారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు







**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ 396 వ జయంతి ఉత్సవాలు నాగవీధి జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గణపురం గ్రామ సర్పంచ్ కటుకూరి రాధిక శ్రీనివాస్ పాల్గొని చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ మహా అన్నదాన కార్యక్రమానికి గణపురంలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాయంకాలం చత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను బైక్ ర్యాలీని సాయిబాబా గుడి దగ్గర నుండి గణపురంలోని ప్రధాన కూడలి వద్దకు ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చి చత్రపతి శివాజీకి జై అనే నినాదాలతో ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గణపురం ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ, గణపురం లోని ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, చత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు పసునూటి రాజు , బొల్ల శ్రీకాంత్, బోడిగే శివ,మచ్చిక రక్షిత్, పల్లబోయిన శివశంకర్, నూనెగంటి రజినీకాంత్, ఆషాఢం మధు,మహమ్మద్ పాషా,మామిడి శివ, మామిడి అజయ్, రావుల వినయ్, మార్క ధనుష్, గుర్రం కిషోర్, పసునూటి శ్రీకాంత్, పసునూటి శంకర్, మల నగేష్, దాసరి రోహిత్, ఓరుగంటి వెంకటేష్,బొమ్మ ప్రదీప్, ఎగోళం భాను, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వైనాల లింగన్న పాల్గొన్నారు

# విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి పడగొట్టేందుకు విఫల యత్నం

## పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యుత్ శాఖ సిబ్బంది



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** న్యూ బోయిన్పల్లి అంజయ్య నగర్ లో విద్యుత్ సరఫరా చేసే స్తంభాల్ని వాహనంతో ఢీ కొట్టి తొలగించే ప్రయత్నం చేశారు. కేవలం తన స్వలాభం, ఇంటి నిర్మాణం కోసం, కావాలని విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టించారాని తెలుస్తుంది. న్యూ బోయినపల్లి అంజయ్య నగర్ ఇంటి నెంబర్ 9-6-68/1 ఇంటిముందు విద్యుత్ శాఖ అధికారులు స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. కాగా గత నెల ఈ స్తంభాన్ని ఓ భారీ వాహనంతో ఢీ కొట్టించి, పడగొట్టే ప్రయత్నం చేశారు. ఇదంతా ఇంటి ఎదురుగా ఉన్న ఓ సీసీ కెమెరాలు రికార్డు అయింది. ఇదిలా ఉంటే స్వయంగా విద్యుత్ శాఖ అధికారులే సంఘటన స్థలాన్ని పరిశీలించి అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. మరోవైపు అదే స్థలంలో తిరిగి విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేస్తామని మిత్రులారా ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలిపారు. ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు ఎటువంటి పనుల్లో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలే దని స్థానికులు చెబుతు న్నారు. ఇదిలా ఉంటే టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం ఇప్పటివరకు నోరు మెదపక పోవడం వెనకాలో ఉన్న ఆంతర్యం ఏంటన్న ప్రశ్నలు వస్తున్నాయి. సదరు వ్యక్తికి అధికారులు అండ దండలు మెండుగా ఉన్నాయని తెలుస్తోంది. అంతేకాదు స్థానిక ప్రజా ప్రతినిధి అండదండలతోనే సదరు వ్యక్తి ఇంత పెద్ద ఉదంతానికి శ్రీకారం చుట్టినట్లు స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక బలంగా ఢీ కొట్టిన ఆ స్తంభం పడిపోయేందుకు సిద్ధంగా ఉంది, అదే స్థలంలో తిరిగి స్తంభాన్ని ఏర్పాటు చేస్తారా లేక వేరే ప్రాంతానికి మారుస్తారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. సుమారు 20 రోజులు గడిచినప్పటికీ ఈ స్తంభాన్ని ఎందుకు తొలిగించడం లేదు? కొత్త స్తంభాన్ని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. స్తంభాన్ని బలంగా ఢీకొట్టిన ఆ సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అన్నది ప్రశ్నార్థకంగా మారింది. కేవలం తన స్వలాభం తన ఇంటి కోసమే ఇలా స్తంభాన్ని ఢీ కొట్టించినట్లు స్థానికులు తెలిపారు. ఇలాంటి వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తారా లేదంటే దాసోహం అయిపోతారా అన్నది తేలాల్సి ఉంది.

# కాగజ్ నగర్లోని సంఘం బస్తీలో పేలిన గ్యాస్ సిలిండర్



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్లోని సంఘం బస్తీలో శనివారం గ్యాస్ సిలిండర్ పేలి ఒక ఇంట్లో ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో అక్కడ ఉన్న పలువురికి గాయాలవ్వగా, స్థానికులు వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రమాద తీవ్రతకు ఇంటి సామాగ్రి ధ్వంసమైంది. పేలుడుకు గల కారణాలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# కాపువాడలో వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణం ప్రారంభం





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలోని కాపువాడ ఆర్ఆర్ఓ క్యాంప్ ప్రాంతంలో గల పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు శనివారం ప్రారంభమయ్యాయి. ఆలయం శిథిలావస్థకు చేరడంతో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించాలని కమిటీ నిర్ణయించింది. ఇందులో భాగంగా జేసీబీ యంత్రాలతో పాత నిర్మాణాన్ని తొలగించారు. స్థానిక భక్తులు, కాలనీ వాసుల సహకారంతో అన్ని ఆధునిక సౌకర్యాలతో ఆలయాన్ని నిర్మించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.

# నిషేధిత ప్లాస్టిక్ విక్రయిస్తే కఠిన చర్యలు మున్సిపల్ కమిషనర్





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** పర్యావరణానికి ముప్పుగా మారిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ను నిర్మూలించే దిశగా కాగజ్ నగర్ మున్సిపల్ యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతి ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని పలు వ్యాపార సముదాయాల్లో శానిటేషన్ సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భారీగా నిల్వ ఉంచిన నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# భరోసా సెంటర్ తనిఖీ చేసిన జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

## లైంగిక వేధింపుల బాధితులకు భరోసా సెంటర్ అండగా నిలుస్తుంది





**విజేత, పెద్ద శంకరంపేట్:** లైంగిక వేధింపులకు గురైన మహిళలు, బాలలకు భరోసా సెంటర్ ద్వారా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్నామని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని భరోసా సెంటర్ను ఆయన సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించిన అదనపు ఎస్పీ, పోక్సో కేసులు, లైంగిక వేధింపుల బాధితుల రక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు, మానసిక కౌన్సిలింగ్, న్యాయ సహాయం, అవగాహన కార్యక్రమాల నిర్వహణ తీరును సమగ్రంగా పరిశీలించారు. లైంగిక దాడులు, వేధింపులకు గురైన మహిళలు, బాలల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని, వారికి భయాందోళన కలగకుండా ధైర్యం కల్పించాలని సిబ్బందికి సూచించారు. బాధితులకు ఎప్పటికప్పుడు న్యాయ, వైద్య సహాయం అందించడంతో పాటు మానసిక బలం చేకూర్చాలని, పోక్సో చట్టాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, వేధింపులు, అత్యాచారాలు, నిరాదరణకు గురైన మహిళలు, పిల్లలకు ఒకే చోట న్యాయపరమైన, వైద్యపరమైన సేవలు, సామాజిక భద్రత, మానసిక ధైర్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర పోలీస్ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. బాధితులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఒకే చోట అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు. లైంగిక వేధింపులకు గురైన వారు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలు, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు మరింత కఠినంగా ఉన్నాయని, లైంగిక వేధింపులు లేదా దాడులకు పాల్పడిన వారికి కఠినమైన జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భరోసా ఎస్ఐ శిరీష, భరోసా కోఆర్డినేటర్ సౌమ్య, లీగల్ అడ్వైజర్ శ్వేతతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన సర్పంచుల శిక్షణా తరగతుల శిబిరం



**విజేత మామడ:** పెంబి,మామడ మండలాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు దుర్గాబాయి మహిళా ప్రాంగణం (చించోలి)లో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (TGIRD) ఆధ్వర్యంలో ఐదు రోజుల ప్రత్యేక శిక్షణ తరగతులు శనివారం రోజుతో ముగిశాయి.పంచాయతీరాజ్ చట్టం, గ్రామ పాలన, నిధుల వినియోగంపై అవగాహన కల్పించారు.ఇందులో డీఎల్పీవో లింగయ్య, మామడ ఎంపిడివో సుశీల్ రెడ్డి, ఎంపివో లు శ్రీనివాస్,హరి క్రిష్ణ, అనిల్,పలువురు పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్ లు ఉన్నారు.

# చిగురుమామిడి మండల ఎంఈఓ గా జయప్రద నియామకం



**విజేత : చిగురుమామిడి :** ఇందుర్తి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయప్రద చిగురుమామిడి మండల విద్యాధికారిగా నియమితులయ్యారు.ఇక్కడ పనిచేసిన ఎంఈఓ పావని సెలవులపై వెళ్లగా ఇందుర్తి జడ్పిహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం కు అదనపు బాధ్యతలు అప్పజెప్పారు.ఈ సందర్భంగా జయప్రద శనివారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపించడం జరిగింది కింద మంజూరైన చెక్కులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పంపిణీ చేశారు అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీ ప్రణాళికతో నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






**విజేత మెదక్ జిల్లా ప్రతినిధి :** మెదక్ జిల్లాలో జరగనున్న పదవ తరగతి పరీక్షలను కచ్చితమైన ప్రణాళికతో, ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించిన చీఫ్ సూపరింటెండెంట్లు, విభాగాల అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్టోరేజ్ పాయింట్ నుండి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తరలించే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలు సురక్షితంగా పరీక్షా కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష ప్రారంభానికి ముందు ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. ప్రతి పరీక్షకు మధ్య తగినంత విరామ సమయం ఉన్నందున, తదుపరి పరీక్షకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, పరీక్షల విభాగం అధికారి కరుణాకర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మండల విద్యాధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ పరిధిలోని పల్లవి ఆశ్రమ సర్వే నెంబర్ 454లో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ శాఖ చర్యలు



**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ మండల పరిధిలోని పల్లవి ఆశ్రమ ప్రాంతంలో ఉన్న సర్వే నెంబర్ 454లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలపై దుండిగల్ తహసీల్దార్ మరియు రెవెన్యూ అధికారులు కూల్చివేత చర్యలు చేపట్టారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి అనుమతుల్లేకుండా నిర్మించారని వచ్చిన ఫిర్యాదుల మేరకు అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.స్థల పరిశీలనలో భూమి రికార్డులు పరిశీలించిన అధికారులు, సంబంధిత వ్యక్తులకు ముందస్తు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం జేసీబీ సహాయంతో అక్రమ నిర్మాణాలను తొలగించారు. కూల్చివేతల సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించడం చట్టవిరుద్ధమని, భవిష్యత్తులో ఇటువంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానికులు ప్రభుత్వ భూములను రక్షించడంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు భూముల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, అక్రమ ఆక్రమణలపై నిరంతరంగా తనిఖీలు కొనసాగుతాయని రెవెన్యూ అధికారులు వెల్లడించారు.


# మాతృభాష గొప్పతనాన్ని మరువ వద్దు

## తెలుగునాడు సమితి ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవ వేడుకలు..




**విజేత, మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం పరిధిలో మాతృభాష గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలని ప్రధాన ఉపాధ్యాయురాలు బి అరుణాదేవి అన్నారు. తెలుగునాడు సమితి ఆధ్వర్యంలో కుషాయిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో బి అరుణాదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ తెలుగు నేలపై ఉన్న ప్రతి ఒక్కరు తెలుగు నేర్చుకోవాలని, తెలుగులోనే మాట్లాడాలని, తద్వారా తెలుగు వికసించాలని ఆమే కోరారు.తెలుగునాడు సమితి అధ్యక్షులు గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడుతూ మన మాతృభాష అయినటువంటి తెలుగును మర్చిపోవద్దని, కొత్త విషయాలు ఎన్ని నేర్చుకున్న పాత విషయాలు మర్చిపోవద్దని, విద్యార్థులకు సూచించారు. ఇటువంటి భాషా దినోత్సవాలు తరచుగా పాఠశాలల్లో జరపాలని ఆయన కోరారు.తెలుగునాడు సమితి ప్రధాన కార్యదర్శి ఎం రాంబాబు మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ప్రాధాన్యతను వివరించారు. తెలుగు భాష వికాసానికి, తెలుగు భాష పరిరక్షణకు 2003 సంవత్సరం నుండి తెలుగునాడు సమితి ఎంతో కృషి చేస్తుందని వివరించారు. ధరణి దినపత్రిక సంపాదకులు జి. రోజారాణి విద్యార్థులకు మాతృభాష ప్రాధాన్యతను తెలిపారు.అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు జరిపిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పి వీరేశలింగం, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రాధిక అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు శాఖ అధ్యక్షులు డా. కె.సురేశ్ మాట్లాడుతూ... ప్రాథమిక స్థాయిలో మాతృభాషలో విద్యా బోధన వలన మనోవికాసం చెందుతుందని, ఇతర భాషలు సులభంగా నేర్చుకోవడంతో పాటు శాస్త్ర విజ్ఞానం కూడా విద్యార్థులకు ఎంతో బాగా బోధపడుతుందని తెలిపారు. ఇతర భాషలు ఎన్ని నేర్చుకున్న మాతృభాషను మరచిపోవద్దని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా డా. చింతల రాకేష్ భవాని వ్యవహరించగా, అధ్యాపకులు డా.ఎస్.రమేష్, ఎన్.సురేష్, హృదయ రాజు, డా. మాధవి, రవికుమార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న ఎంపీ రఘునందన్ రావు

రఘునందన్ రావు బీసీ ముదిరాజులకు అన్యాయం చేస్తున్నారు

రఘునందన్ రావుకు ముదిరాజులు అంటే కోపం ఎందుకు చెప్పాలి : మహేందర్ ముదిరాజ్



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం, టీఎంపీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గద్దగూటి మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో బీసీ బిడ్డ నీలం కవిత మధు ముదిరాజ్ కౌన్సిలర్గా గెలిచిన అభ్యర్థి తర్వాత ఒక బీసీ బిడ్డ ఎక్కడ చైర్మన్ ఎన్నిక అవుతుందా అని ఒక్క కౌన్సిలర్ బిజెపి గెలవలేని సందర్భంలో రఘునందన్ రావు బీసీ బిడ్డ చైర్మన్ అవుతుందని బీసీలను అణగతొక్కలని ఉద్దేశంతో ఒక బిసి ముదిరాజ్ బిడ్డకు అన్యాయం చేయడం, కాకుండా, పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , ఎంపీ రఘునందన్ రావు, ఒకేసారి వెళ్లి బిసి ముదిరాజ్ బిడ్డకు చైర్మన్ పదవి దకొద్దని, ఎక్స్ అఫీసియా ఓటు వేయడం జరిగింది, బీసీ సమాజానికి అన్యాయం చేయడం అని బీసీ ముదిరాజ్ నేతలు ఆరోపిస్తున్నారు, బీసీ ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధి బీసీలకు వ్యతిరేకంగా సిగ్గుచేటని అన్నారు, బీసీ హక్కుల పర్యరక్షణ కోసం పోరాడుతామని, ఇప్పటికైనా బిసి ముదిరాజుల జోలికి వస్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేసి తగిన బుద్ధి చెప్తామని, మహేశ్వరం టీఎంపీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గద్దగూటి మహేందర్ ముదిరాజ్ తెలిపారు,

# రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు బిఆర్ఎస్ నాయకుల వినతి

ముస్సిపల్ చైర్మన్ ఎన్నిక ఫలితాన్ని ప్రకటించి, వైస్ చైర్మన్ ఎన్నిక త్వరగా జరిపేలా ఆదేశాలు ఇవ్వాలి.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ను బిఆర్ఎస్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద గౌడ్, ఎమ్మెల్సీలు శంభిపూర్ రాజు, దాసోజు శ్రవణ్, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పార్టీ నేతలు శనివారం కలసి వినతి పత్రం అందించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో గెలిచిన బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులతో చైర్మన్ ఎన్నిక నిర్వహించగా వైస్ చైర్మన్ ఎంపిక ప్రక్రియ కోర్టు స్టేతో ఆగడం బాధాకరమని వెంటనే ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ఫలితాన్ని ప్రకటించి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక వెంటనే జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని ఎన్నికల కమిషనర్ ను బీఆర్ఎస్ నేతలు కోరారు.

# మన్నాసన్పల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు ప్రారంభం





**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండలం మన్నన్ పల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి, ఈనెల 21 నుండి 24వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి అని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ కంది అరుణ రమేష్ తెలిపారు , ఈ బ్రహ్మోత్సవాలు భాగంగా, 21 శనివారం, ఫస్ట్ రోజు గణపతి హోమం తో ప్రారంభమై, 24న మంగళవారం బోనాలతో అమ్మవారికి మొక్కులు సమర్పించి, బ్రహ్మోత్సవాలు ముగిస్తాయి , కనుక వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో అమ్మవారి భక్తులు, వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవాలని తెలిపారు, ఎల్లమ్మ తల్లి బ్రహ్మోత్సవాలలో భాగంగా గ్రామ సర్పంచ్ పుష్ప మల్లేష్ యాదవ్, అలాగే ఆలయ కమిటీ నిర్వాహకులతో గణపతి హోమంలో పాల్గొన్నారు, సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరు అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవాలని తెలియజేశారు, గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా బ్రహ్మోత్సవాలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, శ్రీ రేణుక ఎల్లమ్మ కమిటీ చైర్మన్ కంది అరుణ రమేష్, భక్త బృందం కోరారు, ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ మర్యాద రాఘవేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# పాఠశాల కాంపౌండ్ వాల్ కు భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్ రాంభాయ్ నర్సింలు





**విజేత,పాపన్నపేట :** వెంకటాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సర్పంచ్ ఎరుకల రాంబాయి నర్సింలు భూమి పూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎంఎన్ఆర్ఇజిఎస్ కింద రూ.10 లక్షలు రూపాయల మంజూరయ్యాయి. కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. పాఠశాల ప్రహరీ గోడ కాంపౌండ్ వాల్ ను పూర్తిస్థాయిలో నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు సంగమేశ్వర్ కోరారు. ప్రస్తుతం కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.10 లక్షలు రూపాయలు మంజూరయ్యాయని, నిధులు సరిపోకపోతే మంత్రి, అధికారుల సహకారంతో అదనంగా నిధులను మంజూరు చేయించే విధంగా కృషి చేస్తానని సర్పంచ్ రాంబాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సంగమేశ్వర్, పంచాయతీ కార్యదర్శి హరికుమార్, అంగన్వాడీ టీచర్ వరలక్ష్మి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఉప్పరి సాయిలు, విఓఏ సోమయ్య, కాంగ్రెస్ నాయకులు ఎర్కల సాయిలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, పేరెంట్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పునఃప్రారంభం -- 23 నుంచి మండల స్థాయిలో వినతుల స్వీకరణ

కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్ ద్వారానే దరఖాస్తులు

మార్చి 2 నుంచి యథావిధిగా ప్రజావాణి నిర్వహణ




**విజేత మెదక్ :** మెదక్ జిల్లాలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుంచి మళ్లీ ప్రారంభం కానుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఇటీవల జరిగిన 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా పడిన ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీన కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం సాధారణ విధానంలో కాకుండా హెల్ప్‌డెస్క్ ద్వారా మాత్రమే దరఖాస్తులు స్వీకరించనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తమ వినతులను నేరుగా అధికారులకు అందజేయకుండా ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్‌డెస్క్ వద్ద నమోదు చేయాలని సూచించారు. తద్వారా ప్రజల వినతులను సమగ్రంగా పరిశీలించి, సంబంధిత శాఖలకు వేగంగా పంపించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా, ప్రజలకు సౌకర్యంగా ఉండేందుకు మండల స్థాయిలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 23వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని అన్ని ఆర్డీవో కార్యాలయాలు, తాసిల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించి, ప్రజల సమస్యలను స్థానికంగానే స్వీకరించి పరిష్కరించేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. దీంతో ప్రజలు జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా తమ మండలంలోనే వినతులను సమర్పించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. మరోవైపు, కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం మార్చి 2వ తేదీ నుంచి యథావిధిగా కొనసాగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులు, వినతులను నేరుగా అధికారులకు అందజేయవచ్చని తెలిపారు. ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను ప్రాధాన్యతగా తీసుకుని, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ రాహుల్ రాజ్ విజ్ఞప్తి చేశారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు








**విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలంలోని సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకొని సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బంజారా మహోత్సవంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు బంజారా సోదర సోదరీమణులతో కలిసి ఎమ్మెల్యే ఉత్సాహభరితంగా నృత్యం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శి. ఆయన బోధనలు నేటి తరానికి ఆదర్శప్రాయం. బంజారా సోదరులు సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా మరింత ముందుకు వెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది అని అన్నారు అలాగే ప్రభుత్వం బంజారా సోదరుల సంక్షేమం కోసం చేపడుతున్న పలు కార్యక్రమాలను ఎమ్మెల్యే వివరించారు తండాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయింపు తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి మౌలిక సదుపాయాల కల్పన చేసి విద్య, ఉపాధి అవకాశాల పెంపు కోసం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు బంజారా మహోత్సవాల నిర్వహణ ప్రభుత్వ సహకారంతో బంజారా సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు అలాగే పోడు భూముల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు అల్ ఇండియా బంజారా సేవా సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బంజారా సంఘ నాయకులు, బంజారా సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డితో తాండూరు కాంగ్రెస్ శ్రేణులు




ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

పుష్పగుచ్చం అందించిన నూతన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు



**విజేత తాండూర్ :** వికారాబాద్ జిల్లాలోని హరిత రిసార్ట్ లో ఉభయ తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన శిక్షణ శిబిర కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి, కౌన్సిలర్లు, నేతలు తరలివెళ్లారు. కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్వాగతం పలికారు. అదేవిధంగా తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కౌన్సిలర్లు ఎమ్మెల్యే బీఎంఆర్ సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంకు పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరు పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, డ్రైనేజ్ మరియు రోడ్ల సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా మెరుగుదల వంటి అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నాయకత్వంలో తాండూర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రిగా పూర్తిస్థాయి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా నూతన చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు అందరు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పరిపాలనతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు , చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి , పరిగి ఎమ్మెల్యే టి. రాంమెహన్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, నాయకులు ఉప్పరి మల్లేశం పలువురు నేతలు ఉన్నారు

# భూమి పూజతో మహిళా సహకార సంఘం భవన నిర్మాణానికి శ్రీకారం

**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని గర్నూర్ గ్రామంలో మహిళా సాధికారతకు దోహదపడే మహిళా సహకార సంఘం భవన నిర్మాణానికి ఘనంగా భూమి పూజ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి మరియు మహిళల ఆర్థిక స్వావలంబనను దృష్టిలో ఉంచుకుని ఈ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టడం గ్రామంలో ఆనందాన్ని నింపింది. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పూసల ప్రియాంక హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఉప సర్పంచ్ రాజేందర్, గొల్లనగు లక్ష్మన్, అద్మల గంగాయ, ఎట్టం రాజేశ్వర్ తదితర గ్రామ పెద్దలు, మహిళా సంఘ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి సాధించేందుకు, సంఘం కార్యకలాపాలు విస్తరించేందుకు ఈ భవనం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. భవనం పూర్తయిన తర్వాత శిక్షణ కార్యక్రమాలు, చిన్న స్థాయి ఉపాధి కార్యకలాపాలు, సమావేశాలు నిర్వహించేందుకు సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధి గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని, ఈ భవనం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరిగి సంఘం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు ఈ నిర్మాణాన్ని స్వాగతిస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తామని తెలిపారు.

# అందని రైతు బంధు... అయోమయంలో రైతన్నలు..

రైతుబంధు కోసం రైతుల ఎదురుచూపులు..

వేస్తారా.. వేయరా అనే సందిగ్ధంలో రైతులు..?






**విజేత బిచ్కుంద :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రైతుబంధు డబ్బులు రైతు ఖాతాలో జమ చేయలేదు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఎప్పుడో అందించాల్సిన రైతుబంధు ఫిబ్రవరి నెల ముగిస్తున్న అందకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు వేస్తుందా లేదా అనే సందిగ్ధంలో రైతులు, రైతుబంధు కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 7500 రైతుబంధు అందిస్తామన్న, ఖరీఫ్ లో ఎకరానికి 6000 చొప్పున రైతుబంధు రైతుల ఖాతాలో జమ చేసింది. రబీ సీజన్ పంటకు అందాల్సిన రైతుబంధు డబ్బులు ఇప్పటివరకు రైతుల ఖాదాలో పడకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కంది, శనగ పంటలు సాగుతో పాటు,కల్లాలు అయిపోయి, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్న ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు వేయలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఖాతాలలో రైతుబంధు డబ్బులు జమ చేస్తుందా లేదా వేచి చూడాల్సిందే.

# పీఎం కిసాన్ లబ్ధిదారులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి విద్యాధరి.




**విజేత, ఇబ్రహీంపట్నం :-** పీఎం కిసాన్ లబ్ధిదారులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి విద్యాధరి తెలిపారు. రైతులు వెంటనే సమీప మీసేవ కేంద్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ముఖ్యంగా పీఎం కిసాన్ లబ్ధిదారులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు. లేనిచో వారి ఖాతాలకు పిఎం కిసాన్ నిధుల విడుదల నిలిచిపోయే అవకాశం ఉందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొరకు మీసేవ వద్దకు భూమి పాస్ బుక్, ఆధార్, ఆధార్ ఓటిపి వచ్చే ఫోన్ తీసుకొని వెళ్లాలని సూచించారు. రైతులకు వీలుగా గ్రామ పంచాయతీ వారిగా మీసేవ క్యాంపు ఏర్పాటు చేయబడుతున్నదని తెలిపారు. కావున రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అర్హులు కావాలని కోరారు. శనివారం ఎంపీ పటేల్ గూడలో క్యాంపు నిర్వహించబడుతుంది. ఇప్పటికే అన్ని గ్రామపంచాయతీలలో ఒక విడత క్యాంపు నిర్వహించగా, తదుపరి ఆదిభట్ల, కొంగరకలన్, సాహెబ్ గూడ, తులేకలన్, ముకునురులో ప్రజా ప్రతినిధుల ద్వారా రైతులకు తెలియ చేసి రానున్న 3 రోజులో క్యాంపు నిర్వహించబడును అన్నారు.

# బిచ్కుందలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

భారీ సంఖ్యలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ 10 వార్డులను గెలుచుకున్న సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిచ్కుంద మున్సిపల్ లో ఘనవిజయం సాధించినందుకు పాత్ర పోషించిన నాయకులకు, ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజలతోనే ఉంటుందని, అభివృద్ధిలో బిచ్కుందను మరింత ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు సీమా షెట్కార్, ఉపాధ్యక్షులు భాగ్యలక్ష్మి, కౌన్సిలర్లు, గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలపట్ల విద్యార్థులు భయాందోళన చెందొద్దు

## టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు




**విజేత తల్లాడ:** పదో తరగతి పరీక్షల పట్ల విద్యార్థులు భయాందోళన చెందొద్దని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. శనివారం స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ పార్టీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని అతను మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి సబ్జెక్టుని అర్థం చేసుకొని చదవాలని అన్నారు. గైడులను, మెటీరియల్ను ఆధారపడకుండా టెస్ట్ బుక్ చదివి ప్రశ్నలకు సొంతంగా సమాధానం రాసేలా తయారై ఉండాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ మంచి భవిష్యత్తు కల కంటూనే ఉంటారని, ప్రయత్నించకుండా ఎవరు కూడా ఆ లక్ష్యం చేరలేదని ఆయన అన్నారు.కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి తన లక్ష్యాన్ని ముందు పెట్టుకొని కఠిన అధ్యానంతో కష్టపడి చదివితే విజయం సాధిస్తారని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులు కష్టపడి చదివిపిస్తున్నారనే విషయాన్ని మర్చిపోకుండా వారి యొక్క కష్టానికి ప్రతిఫలంగా, కష్టపడి చదివి మంచి ఉద్యోగాలు సాధించి వారికి తోడుగా ఉండాలని ఆయన సూచించారు.

**విద్యార్థులకు ఫీ రియంబర్స్మెంట్**

స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు అధిక మార్క్స్ తో ర్యాంకు సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం లాగే ఫీజు రియంబర్స్మెంట్ రిజల్ట్ ను శనివారం విడుదల చేశారు. పాఠశాల కరస్పాండెంట్ తల్లితండ్రుల జ్ఞాపకార్థం ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు అధిక మార్కు సాధించిన విద్యార్థులకు 50 శాతం ఫీజులో రాయితీ ఇస్తున్నారు. అలాగే డైరెక్టర్ మేరీ సోఫియా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు తరగతుల్లో మొదటి ర్యాంకు సాధిస్తున్న విద్యార్థులకు ఫీజు లో రాయితీ మేనేజ్మెంట్ కల్పి స్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల లో చదువుతున్న మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మోమండోలు ఇచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో ఫీజు రియంబర్స్మెంట్ పొందిన విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం చిల్డ్రన్స్ డే సందర్భంగా కట్టిన ఫీజులో 50% తిరిగి ఇస్తున్నట్లు మేనేజ్మెంట్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టికే ప్రసన్నన్, డైరెక్టర్ మరీ సోఫియా, యాకూబ్, మోహన్, రవి, రాము, రమేష్, మనీషా, అరుణ, సమత, జాన్సీ, రమ్య, లావణ్య, జర్నలిస్ట్ కృష్ణర్జున్ ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికలలో గెలుపొందిన చైర్మన్,వైస్ చైర్మన్ ఘనంగా సన్మానించిన మోత్కూరి లింగా గౌడ్లి





**విజేత,ఆర్మూర్ :** ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల లో భాగంగా ఇటీవల గెలుపొందిన చైర్మన్ గోనె లహరి- రఘు,వైస్ చైర్మన్ కాట్పల్లి వెంకటరెడ్డిని ఘనంగా సన్మానించిన ఆర్మూర్ ప్రాంత సీనియర్ రాజకీయ నాయకులు ఎన్నికల సందర్భంగా అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న సందర్భంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్గా గతంలో ఆర్మూర్ మొట్టమొదటి మున్సిపల్ ఏర్పాటు జరిగిన తరుణంలో అప్పుడు మరియు ఇప్పుడు పద్మశాలి ముద్దుబిడ్డ , విద్యావేత్త ప్రజలతో మమేకమైన నాయకురాలు అందరితో కలిసిపోయి సమస్యను పరిష్కరించే విజ్ఞానం ఉన్న విద్యావేత్త పద్మశాలి ముద్దుబిడ్డ యువకురాలు చైర్మన్ గోనె లహరి-రఘు కు అవకాశం ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఆర్మూర్ ప్రాంత పద్మశాలి తరఫున గోనే లహరి-రఘు,అలాగే సీనియర్ రాజకీయ నాయకులు, యువకులతో,పెద్దమనుషులతో మమేకమైనటువంటి సహజ గుణం కలిగిన మృదుస్వభావి కాటిపల్లి వెంకటరెడ్డిని సన్మానించడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నట్టు ఆర్మూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మోత్కూరి లింగ గౌడ్ తెలిపారు.గోనే దామోదర్, ఆర్మూర్ మాజీ సర్పంచ్ కొంగి సదాశివ్,అర్శల్ నరసయ్య, ఆర్మూర్ మాజీ ఎంపీపీ నరసన్న, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతిభవంతుల గుర్తింపే ప్రభుత్వ లక్ష్యం



**విజేత, సిద్దిపేట ప్రతినిధి:** సిద్దిపేట జిల్లాలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే భాగంగా క్రీడా పోటీలను నిర్వహించి, ప్రతిభావంతులను గుర్తింపు జరిగే విధంగా చీఫ్ మినిస్టర్ కప్ 2025 రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు సిద్దిపేట జిల్లా రంగనాయక సాగర్ ప్రాజెక్టు పై జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నరసయ్య లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్పు పేరిట గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను గుర్తించడానికి, ప్రతిభా గల క్రీడాకారులకు ప్రోత్సాహకాలుగా అందజేస్తున్నట్లు వారు చెప్పారు.. ప్రతిభ ను గుర్తించి శిక్షణ ఇవ్వడానికి శిక్షకుల నియామకం చేపడుతున్నట్లు తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక ఎదుగుదలకు ఉపయోగపడుతుంది అని చెప్పారు. పల్లెల నుంచి ప్రపంచ స్థాయి వరకు ఆటలనే నినాదం మేరకు ఈ పోటీలను గ్రామస్థాయి నుండి నిర్వహించి ప్రతిభావంతులు పంపుతామన్నారు..విద్యార్థులు యువకులు పెట్టే అవకాశాన్ని ఉపయోగించుకొని తన ప్రతిభను చాటి ఒలంపిక్ స్థాయిలో ఎదగాలని కోరారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు యువకులు పాల్గొన్నారు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ క్రీడలు రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సైకిల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస్, కోశాధికారి చింతకింది శ్రీనివాస్, జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ సౌందర్య, ఖేలో ఇండియా కోచ్ సంజీవ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ మంగారెడ్డి, సిద్దిపేట్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చిన్నకోడూర్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, చంద్లాపూర్ సర్పంచ్ శేఖర్, మాజీఎఫ్ సెక్రటరీ పాతూరి సుజాత, రామేశ్వర్ రెడ్డి, మాలతి, సువర్ణ లత, ఉప్పలయ్య, సిద్దిపేట జిల్లా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కోచులు సైక్లిస్టులు తదితరులు పాల్గొన్నారు. సైక్లింగ్ టెక్నికల్ టీం గా దత్తాత్రేయ, విజయ్ కాంత్ రావు, విజయభాస్కర్, అల్లాడి కృష్ణ, ధర్మ తేజ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రాలను తనిఖీ చేసిన సర్పంచ్‌గౌతమ్



**విజేత మరిపెడ:** మరిపెడ మండలం నీలికుర్తి గ్రామంలోని అంగన్ వాడి 1, 2 కేంద్రాలను సర్పంచ్ తొట్టి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలలోని రికార్డులు, స్టాక్ రిజిష్టర్లు తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు, బాలామృతం, ఎంతమంది పిల్లలు ఉన్నారు, అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. అలాగే పోషకాహారం పంపిణీ విధానం, పరిశుభ్రత, మౌలిక వసతులు, కేంద్రంలో చిన్నారులకు కుర్చీలు, ఆట పరికరాలు అందుబాటులో ఉన్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలోని చిన్నారుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌతం మాట్లాడుతూ పిల్లలకు అక్షర జ్ఞానంతో పాటు ఆటపాటలు నేర్పించాలన్నారు. చిన్నారులకు పూర్వ విద్యతో పాటు శారీరక మానసిక ఎదుగుదలకు దోహదపడే బలవర్ధకమైన ఆహారం వడ్డించాలన్నారు. ప్రభుత్వం నుండి సరఫరా చేసే బాలామృతంతో పాటు మంచి పౌష్టికాహారం అందజేయడంతో పాటు విద్యార్థుల బరువుఎత్తు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ప్రభుత్వం చిన్నారుల ఎదుగుదలకు మంచి పౌష్టిక ఆహారం అందిస్తుందని, వాటితో పిల్లల ఆరోగ్యాలు మెరుగుపరుస్తాయని అన్నారు. పిల్లలను ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రతిరోజూ అంగన్ వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. చిన్నారుల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల బలోపేతాని కృషి చేస్తానని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాధిక, అంగన్ వాడి టీచర్స్ తొట్టి అరుణ, అంగడి శిరీష, గ్రామస్తులు కుమార్, పాక శరత్ తదితరులు పాల్గొన్నారు.

# హాథీరాంజీ 1500 కాలంలో ఉత్తర భారత దేశంనుండి తిరుమలకు వచ్చిన భక్తుడు

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు



**విజయత, హైదరాబాద్ ప్రతినిధి :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలుపుతూ ఇతడు స్వామివారితో పాచికలాడేంత సన్నిహిత భక్తుడని కథనాలున్నాయి. పాచికలాటలో వెంకటేశ్వరుడు ఓడిపోయాడని అందుకే తిరుమలలో హథీరాంజీ మఠం, ప్రధాన ఆలయం కన్నా వంద మీటర్ల ఎత్తులో ఉన్నదని ఒక కథనం: కథ ప్రకారం ఇతనిగురించి అర్చకులు రాజుకు ఫిర్యాదు చేశారు. అతనిని శిక్షించడానికి ముందు రాజు ఒక పరీక్ష పెట్టాడు.. ఒక బండెడు చెరుకు గడలు అతని గదిలో పెట్టి తాళం వేశారు. ఆ చెరుకు గడలను తినగలిగితే అతనిని శ్రీవారి సన్నిహితునిగా అంగీకరిస్తానని రాజు అన్నాడు. స్వామి ఏనుగు రూపంలో వచ్చి చెరుకు గడలన్నీ తినేశాడు. అప్పటినుండి బావాజీని హాథీరాం బాలాజీ అని పిలువసాగారు. అలాంటి బావాజీ, వెంకటేశ్వర స్వామి వారి బంధం గురించి తెలుసుకుందాం: జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలుపుతూ ఇప్పుడంటే కొంతమందికి కష్టం వచ్చినపుడే దేవుడు గుర్తొస్తాడు కానీ పూర్వ కాలంలో అలా ఉండేది కాదు. పూర్వం భక్తులు తమతమ ఇష్టదైవాల పట్ల ఎంతగా తమ భక్తిని చాటుకున్నారంటే, సాక్షాత్తూ దేవుళ్ళే స్వయంగా భువికి దిగివచ్చి వారి కోర్కెల్ని నెరవేర్చేవారు. అలా తన భక్తితో వెంకటేశ్వరున్ని మెప్పించిన అపరభక్తుడు బావాజీ.. ఆయనతో కలిసి పాచికలు ఆడాడు. తిరుమలలోని మాడవీధులలోని ప్రధాన గోపురానికి కుడివైపున్న మఠం ఆ భక్తుడు బావాజీదే. ఆ మఠంపై శ్రీ వెంకటేశ్వరుడు తన భక్తుడు బావాజీతో పాచికలాడుతున్న దృశ్యం వుంటుంది. ఈమఠాన్ని హాథీరాం మఠం అంటారు. కొన్ని వందల ఏళ్ల క్రితం బావాజీ తీర్థయాత్రలు చేస్తూ ఉత్తరాది నుంచి తిరుమలకు చేరుకున్నారు. అక్కడ శ్రీ వేంకటేశ్వరుని దివ్య మంగళ విగ్రహాన్ని చూసిన ఆయన మనసు అక్కడే లగ్నమైపోయింది. తోటి యాత్రికులంతా వెళ్లిపోయినా, ఆయన తిరుమలలోనే ఉండి నిత్యం వేంకటేశ్వరుని దర్శించుకునేవారు. ఆలయంలో గంటల తరబడి బావాజీ నిలబడి ఉండటం, అర్చకులకు అనుమానాస్పదంగా మారింది.. అలాంటి వ్యక్తి నిరంతరం గుడిలో ఉండటాన్ని అనుమానాస్పదంగా భావించిన అర్చకులు ఆయనను బయటకు గెంటివేశారు. ఇకపై ఆలయంలోకి రాకూడదంటూ కట్టడి చేశారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆయన.. శ్రీనివాసుని దర్శనభాగ్యం కోసం చిన్న పిల్లవాడిలా విలపించాడు. రాత్రింబవళ్ళు కన్నీరుమున్నీరయ్యాడు. అప్పుడు అతనిని ఓదార్చేందుకు సాక్షాత్తూ శ్రీనివాసుడే దిగిరాక తప్పలేదు.. నిన్ను నా సన్నిధికి రానివ్వకపోతే ఏం, నేనే రోజూ నీతో సమయం గడిపేందుకు వస్తుంటానని బావాజీకి అభయమిచ్చాడు. అలా నిత్యం రాత్రిపూట పవళింపు సేవ ముగిసిన తరువాత, ఆలయం ఎదురుగా ఉన్న బావాజీ మఠానికి చేరుకునేవాడు శ్రీనివాసుడు. అక్కడ వారిద్దరూ పొద్దు పొడిచేవరకూ కబుర్లతో కాలం గడిపేవారు. కొన్నిసార్లు కాలక్షేపం కోసం పాచికలు ఆడుకునేవారు. అలా సరదాగా గడుపుతున్న తరుణంలో ఓ పరిణామం చోటు చేసుకుంది.. అలా ఒక్కసారి బావాజీతో స్వామివారు పాచికలాడుతూ కాలాన్ని గమనించలేదు. సుప్రభాతవేళ సమీపించింది. జగన్నాథునికి మేల్కొలుపు పాడేందుకు అర్చకులు ఆలయాన్ని సమీపించసాగారు. ఆ చప్పుళ్లను విన్న వేంకటేశ్వరుడు వెంటనే లేచి అక్కడి నుంచి ఆలయం లోపలికి వెళ్లిపోయాడు.. ఆ హడావుడిలో ఆయన కంఠాభరణం ఒకటి మర్చిపోవడంతో అది బావాజి మఠంలోనే ఉండిపోయింది. ఆ ఉదయం మూలవిరాట్టుని అలంకరిస్తున్న అర్చకులు, ఆయన ఒంటి మీద అతి విలువైన కంఠాభరణం మాయమవ్వడం గమనించారు. అదే సమయంలో తన మఠంలో ఉండిపోయిన కంఠాభరణాన్ని తిరిగి ఇచ్చేందుకు బావాజీ ఆలయం లోపలకి ప్రవేశించగా..అతని చేతిలో ఉన్న ఆ ఆభరణాన్ని చూడగానే అర్చకులు మరేమీ ఆలోచించకుండా దాన్ని లాక్కొని ఆయనను దూషిస్తూ స్థానిక నవాబు దగ్గరకు తీసుకుపోయారు. ఆ ఆభరణాన్ని ఎందుకు, ఎలా దొంగలించావని ప్రశ్నించగా,తానేమీ దాన్ని దొంగలించలేదని బావాజీ పేర్కొన్నాడు. సాక్షాత్తూ శ్రీనివాసుడే తనతో రాత్రంతా పాచికలు ఆడాడని, అర్చకులు రావడంతో హడావుడిగా ఆలయంలోకి వచ్చేయడంతో తన కంఠాభరణాన్ని తన మఠంలోని మర్చిపోయాడని వివరించాడు. కానీ,ఎవ్వరూ అది నమ్మలేదు. బావాజీని కారాగారంలో పడేశారు. నిజంగానే ఆ శ్రీనివాసుడు ప్రతి రాత్రి నీకోసం వచ్చిన మాట నిజమే అయితే..నీకు ఒక పరీక్షను పెడుతున్నాం. ఈ కారాగారం నిండా బండెడు చెరుకు గడలు వేస్తాం. ఉదయం సూర్యుడు పొడిచే వేళకి అవన్నీ పొడి పొడిగా మారిపోవాలి. అని నవాబు అతనికి పరీక్ష పెడతాడు. ఆరోజు అర్ధరాత్రి బావాజీని బంధించిన గది నుంచి ఏనుగు ఘీంకారాలు వినిపించాయి. అవేమిటా అని లోపలికి తొంగి చూసిన సైనికుల ఆశ్చర్యానికి అంతులేకుండా పోయింది. ఆ గదిలో నామాలు ధరించిన ఒక ఏనుగు, బండెడు చెరుకు గడలను సునాయాసంగా పిప్పి చేయసాగింది. మూసిన తలుపులు మూసినట్లే ఉన్నాయి. ఎక్కడి కావలివాళ్లు అక్కడే ఉన్నారు. అయినా ఒక ఏనుగు లోపలికి చక్కగా ప్రవేశించగలిగింది. ఆ కార్యక్రమం జరుగుతున్నంతవరకూ బావాజీ రామనామస్మరణ చేస్తూనే ఉన్నారు..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు తెలిపారు .

# ఘనంగా టిఆర్ఎస్ యువనాయకుడు జన్మదిన వేడుకలు



**విజేత దేవరకద్ర :** దేవరకద్ర నియోజకవర్గంలోని దేవరకద్ర మండలంలోని పెద్ద రాజమూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకుడు మ్యాకలి రోహిత్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని యువకులు కేకును తీసుకువచ్చి శాలువాతో సన్మానించి జన్మదిన వేడుకలను నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, ప్రాణేష్ సాయి నవీన్, సురేష్, మమ్ము, బాలకృష్ణ ప్రవీణ్ కృష్ణయ్య రవి పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీ ప్రణాళికతో నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






**విజేత మెదక్ జిల్లా ప్రతినిధి:** మెదక్ జిల్లాలో జరగనున్న పదవ తరగతి పరీక్షలను కచ్చితమైన ప్రణాళికతో, ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించిన చీఫ్ సూపరింటెండెంట్లు, విభాగాల అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్టోరేజ్ పాయింట్ నుండి పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తరలించే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలు సురక్షితంగా పరీక్షా కేంద్రాలకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష ప్రారంభానికి ముందు ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. ప్రతి పరీక్షకు మధ్య తగినంత విరామ సమయం ఉన్నందున, తదుపరి పరీక్షకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, పరీక్షల విభాగం అధికారి కరుణాకర్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మండల విద్యాధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు సకాలంలో టీకాలు వేయించండి: సర్పంచ్ సమ్మయ్య




**విజేత, పినపాక :** పొట్లపల్లి గ్రామపంచాయతీ ప్రజలు పిల్లలకు సకాలంలో టీకాలు వేయించాలని సర్పంచ్ సమ్మయ్య సూచించారు. పినపాక మండలం పోట్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన టీకా కేంద్రాన్ని ఆయన శనివారం పరిశీలించి, అక్కడి సౌకర్యాలు మరియు వైద్య సేవలను వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యుల సూచనల మేరకు పుట్టిన శిశువుల నుండి 18 సంవత్సరాల లోపు పిల్లల వరకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. టీకాలు పిల్లలను అనేక అంటురోగాల నుండి రక్షిస్తాయని, ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. గ్రామంలో టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలు సహకరించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.

# జర్నలిస్ట్ కప్ 2026 ప్రారంభోత్సవానికి కలెక్టర్‌కు ఆహ్వానం




**విజేత, పినపాక :** జర్నలిస్ట్ కప్ 2026 ను పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25వ తేదీ నుండి ఎల్చిరెడ్డిపల్లి క్రికెట్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని గౌరవ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ప్రాంతీయ జర్నలిస్టుల ఐక్యతను, క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని క్రీడాభిమానులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ బృహస్పతి, సీనియర్ జర్నలిస్టులు భరత్, బూర శంకర్, నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

## గౌరారంలో అఖండ హరి నామ సప్తాహం ఘనంగా ముగింపు





**విజేత పిట్లం :** కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామంలో అఖండ హరి నామ సప్తాహం కార్యక్రమం ఏడు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడింది. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హారతులు, భజన కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సప్తాహం ముగింపు సందర్భంగా గోపాల కాలువలను గ్రామంలో ర్యాలీగా తీసుకెళ్లి భక్తులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. గ్రామమంతా భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంతరావు, సప్తాహ మహారాజ్ మాడ పోచయ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, గ్రామ కమిటీ ప్రతినిధులు కొంద్ర విట్టల్, రెంజర్ల సాయిలు, శంకర్, సత్తయ్య, సంతు, జె శంకర్, ఎస్. రాములు, మహేష్, కుమ్మరి రాజు, అంజయ్య కుమ్మరి రమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, ప్రజలు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మొదటి విడత శిక్షణను పూర్తి చేసుకున్న వార్డు సభ్యులు




**విజేత :తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మొదటి విడత ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు ఐదు రోజులపాటు శిక్షణ పూర్తయిందని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు.. శనివారం ట్రైనింగ్ పూర్తయిన వార్డు సభ్యులకు సర్టిఫికెట్లను అందజేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి విడత 133 మంది వార్డు సభ్యులకు శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. రెండో విడత ఈనెల 23 నుండి 27 వరకు 132 మంది సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు జహంగీర్, సంతోష్ కుమార్ ,మాస్టర్ ట్రైనర్స్ సాయికుమార్, ఎండి అల్తాఫ్ ,పవన్ కుమార్, గణేష్, ఉపసర్పంచ్లు ,వార్డు సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ



**విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేడు గంభీరవుపేట మండలంలో ఉపముఖ్యమంత్రి, మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. పర్యటన దృష్ట్యా గంభీరవుపేట మండలంలో ఏర్పాట్లను,హెలిప్యాడ్ ను ఎస్పీ స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి,అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట సిఐ శ్రీనివాస్, ఎస్ఐ అనిల్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాల సమస్యలను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దృష్టికి తీసుకెళ్లిన నాయకులు



**విజేత, ఆర్మూర్ :** హైదరాబాదులోని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత గారిని కలిసి తెలంగాణ ఉన్న రాష్ట్రవ్యాప్తంగా బేడ బుడగ జంగాల సమస్యలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దృష్టికి తీసుకువెళ్లారు.ఆమె వారి సమస్యలకు సానుకూలంగా స్పందించి వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తానని ఆమె హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం జన సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు, హుజూరాబాద్ మండల ఉపాధ్యక్షులు మోతె సుమన్, ఉద్యోగ సంఘం సభ్యుడు అనిల్ కుమార్, సూర్యాపేట గార్లు పాల్గొనడం జరిగింది.

## ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి వెళ్తున్న గ్రామంలో అడ్డగించిన పోలీసులు





**విజేత, ఆర్మూర్ :** కామారెడ్డి లో రాజకీయ పరిస్థితి పరిశీలనలో భాగంగా బీజేపీ నాయకులకు,కార్యకర్తలకు మద్దతుగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి,ఎమ్మెల్సీ అంజిరెడ్డి హైదరాబాదు నుండి వెళ్తున్న క్రమంలో మేడ్చల్ బస్టాండ్ వద్ద పోలీసులు అడ్డగించారు.దీనితో ఎమ్మెల్యే పోలీసులతో వాగ్వాదం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి రోడ్డు పై కూర్చొని నిరసన తెలిపారు. పోలీసులు ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి నీ,ఎమ్మెల్సీ అంజిరెడ్డి నీ పోలీస్ వాహనంలో పోలీస్ స్టేషన్ కి తరలించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలా అణిచివేత చేయడం అంటే ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చడమే అని అతి త్వరలో కామారెడ్డికి బయలుదేరుతామని ఆయన వెల్లడించారు.

## ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేసిన మానవ హక్కుల పోరాటయోధుడు



**విజేత, ఆర్మూర్ :** ఎస్సీలు అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు సబ్సిడీలు అందించాల్సిన ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా ఎస్సీ సబ్సిడీ, ఉపాధి,సమస్యలను పట్టించుకోక తీవ్ర ఆందోళన కలిగిస్తోంది అని సామాజిక న్యాయ,మానవ హక్కుల పోరాట నాయకుడు గుర్రం నరేష్ అన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇవ్వాల్సిన లోన్లు నిలిపివేయడం, "రాజీవ్ యువ వికాస్" పేరుతో ప్రకటించిన బీసీ ఎస్సీ ల పథకాల నిధులు ఎక్కడ పోయాయో స్పష్టత లేకపోవడం ఎస్సీ ల అభివృద్ధి పట్ల ప్రభుత్వం ఆయన విమర్శించారు.ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల కాకపోవడం తో అనేక మంది యువకులు స్వయం ఉపాధి కోరుకునే అభ్యర్థులు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న కార్పొరేషన్ లోన్లు విడుదల చేసి మార్చి నెలలో కొత్తగా రుణాలు మంజూరు చేయాలని గుర్రం నరేష్ డిమాండ్ చేశారు.ఇకనైనా ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని వీడి ఎస్సీ ల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను తక్షణమే విడుదల చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించాలని ప్రజా ఉద్యమ కారుడు గుర్రం నరేష్ డిమాండ్ చేశారు.

## పూసురు గ్రామంలో పుష్కరఘాట్ నిర్మాణం చేయాలి

### వాజేడు ఎంపీడీఓ కి వినతిపత్రాన్ని అందచేసిన పూసురు సర్పంచ్ దబ్బకట్ల.సుమన్



**విజేత. వాజేడు:** రాబోయే 2027 సంవత్సరంలో వచ్చే గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని పూసుర్ గ్రామం నందు పుష్కర ఘాట్ ఏర్పాటు చేయాలని వాజేడు మండల ప్రజాపరిషత్ అధికారి మల్లం.విజయ,కి పూసురు సర్పంచ్ దబ్బకట్ల.సుమన్ వినతిపత్రాన్ని అందజేశారు పూసురు గ్రామ సరిహద్దు నుండి గోదావరి నది ప్రవాహం ఉండటం వలన ,వర్ష కాలం,ఎండాకాలం కూడా పూసురు గ్రామ దరి(ఒడ్డు)వెంటనే నీరు ఉంటుంది కాబట్టి పుష్కర ఘాట్ ఏర్పాటు చేయటం వలన ప్రజలకు భక్తులకు నిరంతరం ఉపయోగపడుతుంది కావున పూసురు గ్రామంలోని గోదావరి నది దరి వెంట పుష్కర ఘాట్ నిర్మాణం చేయాలని ప్రభుత్వానికి సర్వే చేసి తగిన ప్రతి పాదనలు ప్రభుత్వానికి పంపించాలని వాజేడు ఎంపీడీఓ ని సర్పంచ్ దబ్బకట్ల.సుమన్ కోరారు ఆయన వెంట పూసురు గ్రామస్థులు బడే.సన్మాకరావు, కవిరి.చందరావు తల్లడి.నానబాబు పాల్గొన్నారు

## గ్రామ సభ ద్వారా భూరీసర్వే పై అవగాహన సదస్సు



**విజేత,రాయికోడ్:** భూభారతి భూరీసర్వే లో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ముస్తఫా పూర్ గ్రామంలో శనివారం గ్రామసభ ద్వారా ప్రజలకు భూరీసర్వే పై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్(రెవెన్యూ) మాధురి,జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా, రాయికోడ్,మునిపల్లి మండలల మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి,మండల రెవెన్యూ అధికారులు,గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, నాయకులు,గ్రామ ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్(రెవెన్యూ) మాధురి మాట్లాడుతూ భూరీసర్వే చేయడం ద్వారా నిర్దిష్ట భూభాగాల సరిహద్దులు నవీకరించడం జరుగుతుందని దీని ద్వారాఎటువంటి భూవివాదాలకు తావులేకుండా ఎవరి భూమి ఎంత



ఉంది,పట్టాదారులు ఎవరనేది ఖచ్చితంగా తెలుస్తుందని పాత రికార్డుల్లో తప్పొప్పులను సరిచేస్తూ నిజమైన పట్టాదారులకు న్యాయం చేకూరుతుందని భూమిని మ్యాప్ చేస్తూ,నక్ష నవీకరించడం ద్వారా ఆన్లైన్ లో తప్పొప్పులు లేకుండా చూపిస్తుందని తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి లో జరిగిన అవకతవకలను సరిచేస్తూ భూభారతిని అందుబాటులోకి తీసురావడం జరిగిందని అలాగే భూభారతి భూరీసర్వే చేయడం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలంగాణ వ్యాప్తంగా భూభారతి భూరీసర్వే లో భాగంగా పైలెట్ ప్రాజెక్టు గా కొన్ని గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని రాయికోడ్ మండలంలో ముస్తఫా పూర్ గ్రామం ఎంపిక చేయడం సంతోషకరమైన విషయం అని తెలిపారు.

## జహీరాబాద్ నిమ్జ్‌లో ప్యూర్ ఈవీ ప్లాంట్

### రూ.400 కోట్లతో ఏర్పాటు చేస్తున్న సంస్థ




రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ప్యూర్ ఈవీ..తెలంగాణలో మరో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి సిద్ధమవుతున్నది. ఇప్పటికే సంగారెడ్డి వద్ద ప్లాంట్ ఉండగా, కొత్తగా జహీరాబాద్ నిమ్జ్‌లో రూ.400 కోట్ల పెట్టుబడితో మరో ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పబోతున్నట్లు కంపెనీ ఫౌండర్, ఎండీ నిశాంత్ డొంగ్రి తెలిపారు. 40 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయబోతున్న ఈ యూనిట్ వచ్చే రెండేండ్లలో అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. నెలకు 12 వేల నుంచి 15 వేల యూనిట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో కొత్తగా వెయ్యి మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న సంగారెడ్డి ప్లాంట్‌తో 500 మంది ఉపాధి పొందుతున్నారన్నారు. కంపెనీకి చెందిన వాహనాలకు దేశవ్యాప్తంగా డిమాండ్ అధికంగా ఉండటంతో ఈ నూతన ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశీయంగా 70 రిటైల్ అవుట్‌లెట్లు ఉన్నాయని, వచ్చే రెండున్నరేండ్లలో మరో 250 డీలర్‌షిప్‌లను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. మరోవైపు, స్కూటర్, మోటార్‌సైకిళ్లలోనూ కృత్రిమ మేధస్సు ఆధారిత సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది.

## కొనసాగుతున్న రుపీ పతనం




దేశీయ కరెన్సీకి మరిన్ని చిల్లులు పడ్డాయి. అంతర్జాతీయ ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడంతో రూపాయి చారిత్రక కని ష్ఠ స్థాయికా జారుకున్నది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 7 పైసలు కోల్పోయి 84.75 వద్దకు పడిపోయింది. గ్లోబల్ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు భగ్గుమనడం వల్లనే కరెన్సీలు పతనం చెందాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. 84.66 వద్ద ప్రారంభమైన రుఫీ-డాలర్ రేటు 64.65-84.76 స్థాయిలో కదలాడింది.

**యూపీఐ లైట్ పరిమితి 5 వేలకు పెంపు**

ముంబై, డిసెంబర్ 4: యూపీఐ లైట్‌కు సంబంధించి ఆర్థిక లావాదేవీలు జరిపేవారికి రిజర్వ్‌బ్యాంక్ శుభవార్తను అందించింది. యూపీఐ లైట్ వ్యాలెట్ పరిమితిని రూ.2 వేల నుంచి రూ.5 వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించే ఉద్దేశంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సెంట్రల్ బ్యాంక్ వెల్లడించింది. అలాగే ఒక్కో లావాదేవీ పరిమితిని రూ.500 నుంచి రూ.1,000కి సవరించింది. ఎలాంటి పిన్ నంబర్ లేకుండానే ఆఫ్‌లైన్‌లో మొబైల్ ద్వారా లావాదేవీలు జరిపేందుకుగాను ఆర్బీఐ గతంలోనే లైట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సేవల కోసం యూపీఐ లైట్ వ్యాలెట్‌ను నగదు ఉంచాల్సి ఉంటుంది.

## యూపీఐ యూజర్లకు గుడ్‌న్యూస్ లైట్ వాలెట్ పరిమితి రూ.5వేలకు పెంచిన ఆర్‌బీఐ




యూపీఐ ద్వారా చెల్లింపులు చేసే యూజర్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త చెప్పింది. యూపీఐ లైట్ వాలెట్ పరిమితిని రూ.5వేలకు పెంచడంతో పాటు ప్రతి రూ.1000 వరకు గరిష్ఠంగా చెల్లింపు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. యూపీఐ ఆధారిత చెల్లింపుల వ్యవస్థను మరింత ప్రోత్సహించేందుకు ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. యూపీఐ లైట్ ద్వారా.. మొబైల్‌లో ఇంటర్‌నెట్ అందుబాటులో లేకపోయినా చెల్లింపులు చేసుకునేందుకు వీలుంటుంది. అంటే ఆఫ్‌లైన్‌లోనూ చెల్లింపులు చేయొచ్చన్నమాట. ఈ మేరకు 2022 జనవరిలో జారీ చేసిన ఆఫ్‌లైన్ ఫ్రేమ్‌వర్క్ నిబంధనలను ఆర్‌బీఐ బుధవారం సవరించింది. అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్ అవసరం లేనంత వరకు ఆఫ్‌లైన్ విధానంలో చెల్లింపులు జరుగుతాయి. పరిమితి తర్వాత తిరిగి వ్యాలెట్‌లో నగదు జమ చేసుకునేందుకు ఏఎఫ్ఏ ద్వారా ఆన్‌లైన్ మోడ్‌లో మాత్రమే చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆర్‌బీఐ పేర్కొంది. యూపీఐ లైట్ అనేది యూపీఐ పిన్ అవసరం లేకుండా తక్కువ మొత్తంలో జరిపే లావాదేవీలకు అనుమతించే వ్యాలెట్. ఫోన్‌పే, గూగుల్‌పే, యూపీఐ పే కారణంగా డిజిటల్ చెల్లింపుల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ప్రస్తుతం చెల్లింపులను మరింత విస్తరించేందుకు ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటున్నది.

## వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, రియల్టీ స్టాక్స్ కొనుగోళ్లతో మార్కెట్లు లాభపడ్డాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,036.22 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. మధ్యాహ్నం వరకు ఒక్కసారిగా పడిపోయింది. తిరిగి కోలుకొని చివరకు లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 80,630.53 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 81,245.39 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 110.58 పాయింట్ల లాభంతో 80,956.33 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 10.30 పాయింట్లు పెరిగి 24,467.45 వద్ద ముగిసింది. ట్రేండింగ్‌లో దాదాపు 2,307 షేర్లు పురోగమించగా, 1,507 షేర్లు పతనమయ్యాయి. మరో 95 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, అపోలో హాస్పిటల్స్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. భారతీ ఎయిర్‌టెల్, సిప్లా, బజాజ్ ఆటో, టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్ నష్టపోయాయి. సెక్టోరల్ ఫ్రంట్‌లో ఆటో, ఎఫ్‌ఎంసీసీ ఒక్కొక్కటి 0.7శాతం క్షీణించగా.. ఐటీ, మీడియా ఒక్కొక్కటి 0.5 శాతం, రియాల్టీ, పీయూఎస్ బ్యాంక్ రంగాల షేర్లు 2శాతానికి పైగా లాభపడ్డాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ దాదాపు ఒకశాతం లాభపడగా..

# కొబ్బరి బోండం చెరకు రసం సమ్మర్‌లో ఏది బెస్ట్ డ్రింక్



వేసవి ఎండల్లో ఎటు చూసినా కొబ్బరి నీరు, చెరకు రసం బండ్లు కనిపిస్తాయి. ఈ రెండు పానీయాలు విభిన్న ఆరోగ్య లాభాలను అందిస్తాయి. కొందరు దాహం తీర్చుకోవడానికి నీటితో పాటు పండ్ల రసాలు, శీతల పానీయాలు తాగుతారు. అయప్పటికీ, వేసవిలో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారు కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలను ఎంచుకుంటారు. కూల్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ రెండు శరీరానికి ఉత్తమం. అయినప్పటికీ, ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుందో తెలుసుకోవాలి. ఈ పానీయాలు దాహాన్ని తీర్చడమే కాక, శరీరానికి అనేక పోషక ప్రయోజనాలను అందిస్తాయి. వేసవి ఎండలు మండుతున్నప్పుడు శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం అవసరం. కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలు దాహం తీర్చడమే కాక, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది వేసవిలో ఉత్తమ ఎంపిక? పోషక విలువలు, ఆరోగ్య లాభాల ఆధారంగా విశ్లేషిద్దాం.

### కొబ్బరి నీరు..

కొబ్బరి నీరు (100 మి.లీ.) సుమారు 19 కేలరీలు కలిగి తక్కువ శక్తిని అందిస్తుంది. పొటాషియం (250 మి.గ్రా.), సోడియం (45 మి.గ్రా.), మెగ్నీషియం (25 మి.గ్రా.) వంటి ఎలక్ట్రోలైట్‌లు సమృద్ధిగా ఉంటాయి. చక్కెర 3-4 గ్రాములు మాత్రమే కలిగి బరువు నిర్వహణ, మధుమేహం ఉన్నవారికి అనుకూలం. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ కొద్దిగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. వేసవిలో చెమటతో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. చర్మాన్ని తేమగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. కార్బోహైడ్రేట్స్ (3.7 గ్రా.) తక్కువగా ఉండటం వల్ల త్వరిత శక్తి అందించదు.

### చెరకు రసం..

చెరకు రసం (100 మి.లీ.) సుమారు 70-80 కేలరీలు అందిస్తుంది. సహజ చక్కెరలు (13-15 గ్రాములు) ఎక్కువగా ఉండి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇనుము (0.4 మి.గ్రా.), కాల్షియం (11 మి.గ్రా.), పొటాషియం (150 మి.గ్రా.) కలిగి రక్త ఆరోగ్యం, రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ బి కాంప్లెక్స్ కొద్దిగా ఉంటాయి. వేసవిలో అలసట నివారించడానికి రిఫ్రెష్‌మెంట్ డ్రింక్‌గా ప్రాచుర్యం. అధిక చక్కెర కంటెంట్ రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం, కేలరీలు పరిమితం చేసేవారికి అనుచితం. అతిగా తీసుకుంటే బరువు పెరుగుటకు కారణమవుతుంది. నీటి శాతం (90%) ఎక్కువగా ఉండి హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.

### పోషకాల్లో ఏది బెస్ట్..?

కొబ్బరి నీరు అధిక ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 600-700 మి.గ్రా., సోడియం 45 మి.గ్రా.) కలిగి శారీరక శ్రమ, వేడి వాతావరణంలో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. తక్కువ చక్కెర (11 గ్రా./కప్పు), కేలరీలు (45 కేలరీలు/కప్పు) కలిగి బరువు నియంత్రణకు అనువైనది. చెరకు రసం నీటి శాతం (90%) ఎక్కువగా ఉన్నప్పటికీ, తక్కువ ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 200-300 మి.గ్రా., సోడియం 10-20 మి.గ్రా.) కలిగి హైడ్రేషన్‌లో కొంత నెమ్మదిగా పనిచేస్తుంది. అధిక చక్కెర (30-40 గ్రా./కప్పు), కేలరీలు (150-200 కేలరీలు/కప్పు) కలిగి త్వరిత శక్తిని అందిస్తుంది. మధుమేహం ఉన్నవారికి రక్త గ్లూకోస్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.

### ఎవరికి ఏది సరిపోతుంది?

కొబ్బరి నీరు రోజువారీ హైడ్రేషన్, తక్కువ చక్కెర అవసరమైనవారికి, మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునేవారికి ఉత్తమం. శారీరక శ్రమ తర్వాత ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరించడానికి అనువైనది. చెరకు రసం చురుకైన వ్యక్తులకు, అలసట సమయంలో త్వరిత శక్తి కోరుకునేవారికి అనుకూలం. అధిక చక్కెర కారణంగా వారానికి 3-4 సార్లు పరిమితంగా తీసుకోవడం మంచిది. రోడ్డు పక్కన తయారయ్యే చెరకు రసం విషయంలో పరిశుభ్రతపై శ్రద్ధ అవసరం.

# ఖాళీ కడుపుతో అరటిపండు ఇలా తింటే ఎవ్వరికీ తెలియని లాభాలు బోలెడు





అన్ని కాలాలు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఫ్రూట్ అరటి పండు. అందుకే దీనిని పేదవాడి యాపిల్ అని కూడా అంటారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే అద్భుత ఫలం అరటి పండు. అయితే, అరటి పండును కొన్ని రకాల పదార్థాలను కలిపి తినటం వల్ల ఎవరూ ఊహించని ఫలితాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండు నల్ల మిరియాలు కలిపి తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది.

**1 / 5**

ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి.

**2 / 5**



నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్చిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది. నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్చిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్ధకం తగ్గుతుంది.

**3 / 5**

అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో దయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో దయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.

**4 / 5**

అరటి పండు- మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు. అరటి పండు మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు.

# మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు బొడ్డు చుట్టూ కొవ్వు కొవ్వొత్తిలా కరగాల్సిందే



మజ్జిగ శరీర వేడిని తగ్గించి బాడీని చల్లబరుస్తుంది. మజ్జిగ దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి అవసరమయ్యే సోడియం, క్యాల్షియంను అందిస్తుంది. ఇవి శరీరానికి శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచుతాయి. దీంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే, ఇన్ని లాభాలున్న మజ్జిగను అల్లంతో కలిపి తీసుకుంటే రెట్టింపు లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు.

**1 / 5**

అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.

**2 / 5**

అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది. అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.

**3 / 5**

అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది.

**4 / 5**

పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు. పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు.

# ఫ్రిజ్‌లో తరచుగా ఐస్ పేరుకుపోతుందా ఇలా తొలగించండి బెస్ట్ ట్రిక్స్



వేసవి కాలంలో రిఫ్రిజిరేటర్ల వాడకం మరింత పెరిగింది. నీటిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌ను సాధారణంగా ఉపయోగిస్తారు. కానీ మీ ఫ్రిజ్ కొంచెం పాతదైతే, దాని ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవచ్చని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. ఈ సమస్య చాలా సాధారణం. కానీ ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయినప్పుడు దానిని తొలగించడం కష్టమవుతుంది. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం.

**1 / 6**

గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి. గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి.

**2 / 6**

డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.

**3 / 6**

మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు. మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు.

**4 / 6**

ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి. ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి.

**5 / 6**

ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది. ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది.

# చిన్నచూపు చూసేరు మందులకన్నా పవర్‌ఫుల్ బ్రహ్మాస్త్రం కాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం పరారే



వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు..

**ఈ వివరాలను తెలుసుకోండి..**

వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. ఎన్నో పోషకాలు దాగున్న వెల్లుల్లిని రోజూ తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. ఎందుకంటే వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మీ రెగ్యులర్ డైట్‌లో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి..

**వెల్లుల్లి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..**

వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ ఆరోగ్యానికి మంచిది. వెల్లుల్లిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.. అనేక ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని రక్షిస్తుంది. వెల్లుల్లి మన గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లిని తీసుకోవాలి.. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి తినడం వల్ల కలిగే శోథ నిరోధక లక్షణాలు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఆర్థరైటిస్, దయాబెటిస్, కీళ్ల నొప్పులు ఉన్నవారు ముఖ్యంగా వెల్లుల్లిని తమ ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కణ నష్టం నుండి రక్షిస్తుంది. ఆక్సీకరణ నష్టాన్ని కూడా నివారిస్తుంది. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో కూడా పోరాడుతుంది. వెల్లుల్లి జీర్ణ ఆరోగ్యానికి మంచిది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలకు మద్దతు ఇస్తుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇది మంచి డీటాక్స్ లాగా పనిచేస్తుంది. వెల్లుల్లి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. చర్మ సమస్యలు, మొటిమలతో పోరాడుతుంది. ముఖం మీద ముడతలు తొలగిపోతాయి. వెల్లుల్లి వినియోగం జీవక్రియ రేటును పెంచుతుంది.

# ఇక కేవలం 15 రోజుల్లోనే సమస్యకు పరిష్కారం.. ఈ బ్యాంకు కొత్త పోర్టల్!



ఈ రోజుల్లో టెక్నాలజీ పెరిగిపోయింది. బ్యాంకింగ్ వ్యవస్థలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఒకప్పుడు ఏదైనా పని గురించి బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. అది కూడా నెలల సమయం పట్టేది. కానీ ఇప్పుడు కొత్త టెక్నాలజీ వచ్చిన తర్వాత ఇంటి నుంచే బ్యాంకింగ్ సేవలు పొందే సదుపాయం వచ్చింది.. ఇంటి యజమాని బ్యాంకు అకౌంట్ ఉండి అందులో డిపాజిట్ చేసినట్లయితే అతని మరణించిన తర్వాత బ్యాంకును సందర్శించడం ఒక కుటుంబానికి చాలా కష్టమైన పని. అయితే ఈ సమస్య ఇప్పుడు తక్కువ సమయంలోనే పరిష్కారం పొందవచ్చు. ఈ మేరకు ప్రభుత్వ యాజమాన్యంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (×ూదీ) డెత్ క్లెయిమ్ సెటిల్మెంట్ కోసం ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రారంభించింది. ఈ పోర్టల్ ద్వారా రూ.15 లక్షల వరకు క్లెయిమ్‌లు 15 రోజుల్లో పరిష్కారం కానున్నాయి. వినియోగదారులు తమ ఇళ్ల నుండే దరఖాస్తు చేసుకోవచ్చు. పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చు. అలాగే స్థితిని ట్రాక్ చేయవచ్చు. ముఖ్యంగా రూ.15 లక్షల వరకు క్లెయిమ్‌లకు థర్డ్ పార్టీ హామీ అవసరం లేదు. క్లిష్ట సమయాల్లో కుటుంబాలకు ఉపశమనం కలిగించడానికి ఈ చొరవ ప్రవేశపెట్టినట్లు బ్యాంకు బ్యాంక్ పేర్కొంది. దీనివల్ల బ్యాంకులకు తరచుగా వెళ్లాల్సిన అవసరం ఉండదు. క్లెయిమ్‌ల ప్రక్రియను సరళీకృతం చేయడం, పారదర్శకంగా చేయడం లక్ష్యంగా =దీ× మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ చర్య తీసుకుంది.

### ఈ పోర్టల్ రియల్-టైమ్ ట్రాకింగ్ వ్యవస్థ:

ఈ పోర్టల్ రియల్-టైమ్ ట్రాకింగ్ వ్యవస్థను కూడా కలిగి ఉంది. ఇది క్లెయిమ్ వినియోగదారులు ప్రతి దశలోనూ వారి దరఖాస్తుల స్థితిని పర్యవేక్షించడానికి అనుమతిస్తుంది. అర్హత ఉన్న అన్ని క్లెయిమ్‌లను 15 రోజుల్లోపు పరిష్కరిస్తామని బ్యాంక్ పేర్కొంది. క్లిష్ట సమయాల్లో కుటుంబాలకు ఉపశమనం కలిగించడం, సేవలను డిజిటల్‌గా యాక్సెస్ చేయడం ఈ చొరవ లక్ష్యం అని బ్యాంక్ పేర్కొంది. ఈ చర్య బ్యాంక్ డిజిటల్ పరివర్తన వైపు ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించవచ్చు.

### పత్రాలను ఎలా అప్‌లోడ్ చేయాలి?

digit al.iob.bank.in/deathclaimonline కి వెళ్లండి.

### కొత్త క్లెయిమ్ పై క్లిక్ చేయండి.

క్లెయిమ్ నామినేషన్‌తో ఉందో లేదో ఎంచుకోండి.

మీ మొబైల్ నంబర్, ఆధార్ నంబర్, క్యాప్చా కోడ్‌ను నమోదు చేయండి.

మీ దరఖాస్తును సమర్పించిన తర్వాత మీకు ఒక రిఫరెన్స్ నంబర్ అందుతుంది. ఈ నంబర్ క్లెయిమ్‌దారులు తమ క్లెయిమ్ స్థితిని ఆన్‌లైన్‌లో ట్రాక్ చేయడానికి అనుమతిస్తుంది. మృతుల కుటుంబాలకు బ్యాంకు గణనీయమైన ఉపశమనం కల్పించింది. IOB తన కొత్త కార్పొరేట్ వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించింది. ఈ వెబ్‌సైట్ ఆధునిక డిజిటల్ ప్లాట్‌ఫామ్‌పై ఆధారపడి ఉంటుంది. అలాగే కస్టమర్లకు సజావుగా, మెరుగైన ఆన్‌లైన్ అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. కుటుంబాలపై భారాన్ని తగ్గించడం, ప్రక్రియను సులభతరం చేయడం లక్ష్యంగా ఈ చర్య తన డిజిటల్ పరివర్తనలో భాగమని బ్యాంక్ పేర్కొంది.

# మీ బ్యాంకు అకౌంట్‌లో జీరో ఉన్నా రూ.10 వేలు విత్‌డ్రా చేసుకోవచ్చు.. ఎలాగో తెలుసా?



సాధారణంగా బ్యాంకు ఖాతాలో డబ్బులు విత్ డ్రా చేసుకోవాలంటే డబ్బులు ఉండాల్సిందే. కానీ ఈ అకౌంట్లో మాత్రం జీరో ఉన్నప్పటికీ 10 వేల రూపాయల వరకు విత్ డ్రా చేసుకునే సదుపాయం ఉంది. చాలా మందికి ఈ విషయం తెలియకపోవచ్చు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొలి పదవీకాలంలో జన్ ధన్ ఖాతాను తెరవడం అత్యంత ప్రజాదరణ పొందిన పథకాలలో ఒకటి. ఈ పథకం కింద ఖాతాదారులకు బీమా కవరేజ్ మాత్రమే కాకుండా ఓవర్‌డ్రాఫ్ట్ పరిమితి కూడా లభిస్తుంది. ఓవర్‌డ్రాఫ్ట్ అనేది మీ బ్యాంక్ ఖాతా ఖాళీగా ఉన్నప్పుడు కూడా డబ్బును ఉపసంహరించుకోవడానికి మిమ్మల్ని అనుమతించే ఆర్థిక సౌకర్యం అని గమనించాలి. జన్ ధన్ ఖాతాదారులకు ఓవర్‌డ్రాఫ్ట్ పరిమితి రూ.10,000గా నిర్ణయించింది. ఈ పథకం గురించి మరింత తెలుసుకుందాం.

### ఖాతా గురించి:

జన్ ధన్ ఖాతా ఖాతాదారుడి విభిన్న ఆర్థిక అవసరాలను తీర్చడానికి రూపొందించారు. ఇందులో జీరో-బ్యాలెన్స్ ఖాతా, బీమా చేయబడిన రూపే డెబిట్ కార్డ్, ఓవర్‌డ్రాఫ్ట్ ఎంపిక వంటి లక్షణాలు ఉన్నాయి. మెరుగైన ఆర్థిక స్థిరత్వం కోసం ఈ చొరవ లబ్ధిదారులను ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు అనుసంధానిస్తుంది. ఇది దాదాపు 11 సంవత్సరాల క్రితం నరేంద్ర మోడీ మొదటి పదవీకాలంలో ప్రారంభించారు.

### ప్రయోజనాలు ఏమిటి?

ప్రామాణిక బ్యాంకు ఖాతాను తెరవడానికి అర్హత ఉన్న ఏ భారతీయ పౌరుడైనా బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాను (దీూదీణూ) కూడా తెరవవచ్చు. ఈ రకమైన ఖాతాకు కనీస బ్యాలెన్స్ అవసరం లేదు. బ్యాంకు శాఖలు, ూఊవీలు, బ్యాంకింగ్ సర్వీస్ ప్రొవైడర్ల ద్వారా లావాదేవీలు చేయవచ్చు. ఉపసంహరణలు నెలకు నాలుగుకు పరిమితం.

### బీమా, ఓవర్‌డ్రాఫ్ట్ పరిమితి:

ఖాతాదారులకు ప్రమాద బీమాతో కూడిన రూపే డెబిట్ కార్డ్ కూడా లభిస్తుంది. అందరు లబ్ధిదారులు రూ.2 లక్షల బీమా కవర్ పొందాలి. అయితే ఆగస్టు 28, 2018 కి ముందు తెరిచిన ఖాతాలకు రూ.1 లక్ష ప్రమాద బీమా కవర్ అందుబాటులో ఉంది. అదనంగా లబ్ధిదారులు రూ.10,000 వరకు ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యాన్ని పొందవచ్చు. సాధారణంగా క్రెడిట్ మొత్తం ఓవర్‌డ్రాఫ్ట్‌పై ఆ మొత్తాన్ని ఉపయోగించిన రోజులకు వడ్డీ వసూలు చేస్తారు. జన్ ధన్ ఖాతాలు ప్రభుత్వ పథకాలకు అర్హత కలిగి ఉంటాయి -- డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (ఐదీ), ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (ూవీజీజీదీ), ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (ూమీదీ), అటల్ పెన్షన్ యోజన (ూూ), మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ అండ్ రీఫైనాన్స్ ఏజెన్సీ బ్యాంక్ (ముద్ర) పథకం. బడ్జెట్‌కు ముందు సమర్పించిన ఆర్థిక సర్వే మార్చి 2025 వరకు ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన కింద 55 కోట్ల 2 లక్షల బ్యాంకు ఖాతాలు తెరిచినట్లు పేర్కొంది.

# మీ గ్యాస్ సిలిండర్‌పై ఈ నంబర్లు ఉన్నాయా? పేలిపోయే ప్రమాదం.. జాగ్రత్త!



సాధారణంగా ప్రతి ఒక్కరి ఇళ్లల్లో గ్యాస్ సిలిండర్ ఉంటుంది. అయితే ఈ గ్యాస్ సిలిండర్ వాడకంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు పదేపదే చెబుతుంటారు. కొన్ని విషయాలను తెలుసుకోకపోతే ప్రమాదంలోపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయంటున్నారు. మీ సిలిండర్ పై ఈ నంబర్లు ఉన్నట్లయితే సిలిండర్ పేలిపోయే ప్రమాదం ఉందంటున్నారు.. సాధారణంగా ప్రతి ఒక్కరి ఇళ్లల్లో గ్యాస్ సిలిండర్ ఉండే ఉంటుంది. ఈ రోజుల్లో కట్టెల పొయ్యిపై వంట చేసుకునే వారి సంఖ్య తగ్గిపోయింది. ప్రతి ఒక్కరు కూడా గ్యాస్ సిలిండర్‌పైనే వంట చేసుకుంటున్నారు. అయితే సిలిండర్ విషయంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలి. అలాగే కొన్ని విషయాలను తప్పకుండా తెలుసుకోవాలి. ముఖ్యంగా సిలిండర్లకు ఉండే గడువు తేదీ ఉంటుందని మీకు తెలుసా గ్యాస్ పైపు విషయంలో కొన్ని సూచనలు పాటించాలని చెబుతున్నారు. ఇంతకీ, గ్యాస్ సిలిండర్ గడువు తేదీ ఎలా గుర్తించాలి పూర్తి వివరాలు తెలుసుకుందాం..

### సిలిండర్ ఎక్స్?పైరీ తేదీని గుర్తించడం ఎలా?

సాధారణంగా గ్యాస్ వాడేటప్పుడు చాలా మంది సిలిండర్ తీసుకునేటప్పుడు గ్యాస్ లీక్ అవుతుందో లేదో చెక్ చేస్తారు. లేదంటే దాని బరువునూ తనిఖీ చేస్తారు. కానీ, గడువు తేదీని మాత్రం ఎప్పుడూ కూడా చెక్ చేయరు. ఇకపై సిలిండర్ తీసుకునేటప్పుడు గడుపు తేదీ కూడా చెక్ చేసి తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. సిలిండర్‌పై అంటే హ్యాండిల్ కింది భాగంలో ూ, దీ, జ, ఐ అనేవి ఉంటాయి. అనే వాటిల్లో ఏదో ఒక అక్షరం ఉండి పక్కన సంఖ్య కలిగి ఉంటుంది. సిలిండర్ మీద ఉండే ూదీజణల అర్థం తెలుసుకుందాం..

### అక్షరం (A, దీ, జ, ఐ): ఇది సంవత్సరాన్ని నాలుగు త్రైమాసికాలుగా విభజిస్తుంది.

జనవరి నుంచి మార్చి వరకు.

ఏప్రిల్ నుంచి జూన్ వరకు.

జులై నుంచి సెప్టెంబర్ వరకు.

అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు.

ఉదాహరణకు 25 అని ఉంటే: ఇది గడువు ముగిసే సంవత్సరాన్ని సూచిస్తుంది. 25 అంటే 2025. ఈ సంవత్సరం ముగిసిన సిలిండర్ వాడుతున్నట్లయితే వెంటనే గ్యాస్ ఏజన్సీకి సమాచారం అందించండి. లేదా మీరు గ్యాస్ తీసుకునే ముందు ఓ సారి చెక్ చేసుకోండి. ఇలాంటి సంవత్సరం నంబర్ ఉన్నట్లయితే తీసుకోకుండా రిటన్ ఇచ్చేయండి. లేకుంటే అలాగే మీకు తెలియకుండా వాడుతున్నట్లయితే అది పేలిపోయే ప్రమాదం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉదాహరణకు మీరు తీసుకున్న సిలిండర్ మీద "ూ-27" అని రాసి ఉంటే దాని గడువు తేదీ 2027వ సంవత్సరం జనవరి నుంచి మార్చి మధ్యలో ముగుస్తుందని అర్థం చేసుకోవాలి. అందుకే ఎప్పుడు కూడా గ్యాస్ సిలిండర్ తీసుకునేటప్పుడు వీటిని గమనించడం చాలా ముఖ్యం. లేకుంటే ప్రమాదంలో పడవచ్చుంటున్నారు నిపుణులు.

### గ్యాస్ పైపు..

గ్యాస్ సిలిండర్స్ పేలకుండా ఉండడంలో మనం వాడే పైపులు కూడా కీలక పాత్ర పోషిస్తాయి. కొంత మంది మార్కెట్లో తక్కువ ధరల్లో వచ్చే గ్యాస్ పైపులను వాడుతుంటారు. అలాంటివి ఎప్పుడు కూడా కొనుగోలు చేయవద్దంటున్నారు నిపుణులు. తక్కువ రేటులో వచ్చే పైపులు నాణ్యత ఉండవని, క్వాలిటీ లేని పైప్స్, రెగ్యులేటర్లనును కొని వాడుతుంటారు. అలాంటి వాటి వల్ల ప్రమాదం పొంచి ఉందంటున్నారు. నాణ్యత లేవిని పైపు, రెగ్యులేటర్ల వల్ల గ్యాస్ లీకయ్యే ప్రమాదం ఉంది. ఎప్పుడు కూడా దీ×ూ హాల్?మార్క్ ఉన్న రెగ్యులేటర్స్, పైపులను మాత్రమే వాడడం మంచిదని సూచిస్తున్నారు నిపుణులు.

# భారత్-బ్రెజిల్ సంబంధాలలో కొత్త అధ్యాయం.. కుదిరిన కీలక వాణిజ్య ఒప్పందం!



భారతదేశం-బ్రెజిల్ సంబంధాలలో కొత్త అధ్యాయం మొదలైంది. భారత్ - బ్రెజిల్ మధ్య కీలక వాణిజ్య ఒప్పందం కుదిరింది. రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలకు కొత్త ఊపునిచ్చే కీలక అంశాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డసిల్వా మధ్య ద్వైపాక్షిక చర్చలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. భారతదేశం-బ్రెజిల్ సంబంధాలలో కొత్త అధ్యాయం మొదలైంది. భారత్ -- బ్రెజిల్ మధ్య కీలక వాణిజ్య ఒప్పందం కుదిరింది. రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలకు కొత్త ఊపునిచ్చే కీలక అంశాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డసిల్వా మధ్య ద్వైపాక్షిక చర్చలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. అధ్యక్షుడు లూలా, ఆయన ప్రతినిధి బృందాన్ని భారతదేశానికి స్వాగతిస్తూ, ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, "అధ్యక్షులు లూలా, ఆయన బృందాన్ని భారతదేశానికి స్వాగతించడానికి సంతోషిస్తున్నాను. భారత్-బ్రెజిల్ సంబంధాలు చాలా కాలంగా ఆయన దార్శనికత, స్ఫూర్తిదాయక నాయకత్వం ద్వారా ప్రయోజనం పొందాయి" అని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇద్దరు నాయకులు అనేకసార్లు సమావేశమయ్యారు. ప్రతిసారీ బ్రెజిల్ అధ్యక్షులు లూలాకు భారతదేశం పట్ల ఉన్న లోతైన స్నేహం, నమ్మకం స్పష్టంగా అనుభూతి చెందిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అధ్యక్షులు లూలా పర్యటన చారిత్రాత్మకూ× ఇంపాక్ట్ సమ్మిట్‌కు శక్తినిచ్చింది. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ అన్నారు. లాటిన్ అమెరికాలో భారతదేశానికి బ్రెజిల్ అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అని ప్రధాన మంత్రి మోదీ పేర్కొన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 20 బిలియన్ డాలర్లకు మించి తీసుకెళ్లడానికి రెండు దేశాలు కట్టుబడి ఉన్నాయి. "మా వాణిజ్యం కేవలం ఒక సంఖ్య కాదు, ఇది పరస్పర విశ్వాసానికి ప్రతిబింబం. అధ్యక్షులు లూలాతో పాటు వచ్చిన పెద్ద వ్యాపార ప్రతినిధి బృందం ఈ నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది" అని ప్రధాని మోదీ అన్నారు. సాంకేతికత, ఆవిష్కరణలలో సహకారం భారత్-బ్రెజిల్‌లకు మాత్రమే కాకుండా, మొత్తం దక్షిణాది ప్రపంచానికి ముఖ్యమైనదని ప్రధానమంత్రి మోదీ అన్నారు. AI, డిజిటల్ టెక్నాలజీ, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో భాగస్వామ్యాలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు కొత్త దిశానిర్దేశం చేయగలవని ఆయన అన్నారు. అలాగే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా రెండు దేశాలు కలిసి పోరాడుతాయని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# బ్యాంకు లాకర్ నుంచి రూ.60 లక్షల విలువైన ఆభరణాలు మాయం.. ఆర్బీఐ రూల్స్ ఏంటి?



ఇంట్లో ఉన్న బంగారు అభరణాలను దాచుకోవాలంటే బ్యాంకు లాకర్లను వినియోగిస్తుంటారు. ఎందుకంటే లాకర్లలో అభరణాలు భద్రంగా ఉంటాయన్న నమ్మకం అందరిలో ఉంటుంది. కానీ అలాంటి లాకర్ నుంచి 60 లక్షల విలువ చేసే బంగారు అభరణాలు మాయం కావడం సంచలనం రేపింది.. ఎక్కువ భద్రత కోసం ప్రజలు తమ నగలను బ్యాంకు లాకర్లలో ఉంచడానికి తరచుగా భారీ రుసుము చెల్లిస్తారు. చాలా మంది కూడా తమ అభరణాలను బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకుంటారు. కానీ ఆ నగలు లాకర్ నుండే అదృశ్యమైతే ఏమి జరుగుతుంది? దేశ రాజధాని ఢిల్లీలో ఇలాంటి కేసు ఒకటి వెలుగులోకి వచ్చింది. తన బ్యాంకు కీర్తి నగర్ బ్రాంచ్ లాకర్‌లో ఉంచిన రూ.60 లక్షల విలువైన బంగారు నగలు మాయమయ్యాయని ఒక మహిళ పేర్కొంది. PTI నివేదిక ప్రకారం, బ్యాంకు అధికారుల సమక్షంలో లాకర్ తెరిచామని, నగలు కనిపించలేదని ఆ మహిళ చెప్పిందని ఢిల్లీ పోలీసులు తెలిపారు. ఆ మహిళ బ్యాంకు అధికారులకు సమాచారం అందించి, పోలీసులను కూడా సంప్రదించింది. తన బంగారు నగలు దొంగతనానికి గురయ్యాయని ఆమె ఆరోపించింది. అయితే లాకర్‌లో బలవంతంగా ప్రవేశించిన లేదా ట్యాంపరింగ్ చేసిన ఆనవాళ్లు ఏవీ కనిపించలేదని ఢిల్లీ పోలీసులు తెలిపారు. క్రైమ్ బ్రాంచ్‌కు చెందిన బృందం సంఘటనా స్థలానికి చేరుకుని లాకర్‌ను పరిశీలించింది.

# రైతులకు గుడ్‌న్యూస్.. పీఎం కిసాన్ 22వ విడత వచ్చేది అప్పుడేనా..?



రైతుల కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 21వ విడత వరకు డబ్బులు అందగా, ఇప్పుడు 22వ విడత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. కేంద్రం ప్రతి ఏడాది.. కేంద్ర ప్రభుత్వ రైతుల కోసం అమలు చేస్న?న్న పథకాల్లో పీఎం కిసాన్ స్కీమ్ ఒకటి. ప్రతి ఏడాది రైతులు ఆర్థిక సాయం అందుకుంటున్నారు. అది కూడా మూడు విడతల్లో 2 వేల రూపాయల చోప్పున మొత్తం ఏడాదికి రూ.6000 అందిస్తోంది కేంద్రం. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన 22వ విడత కోసం వేచి ఉండటం మరింత ఎక్కువవుతోంది. జనవరి గడిచిపోయింది. ఇప్పుడు ఫిబ్రవరి నెల కూడా ముగియబోతోంది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు తమ బ్యాంకు ఖాతాల్లో రెండు వేల రూపాయల కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. అయితే ఈ 22వ విడతకు సంబంధించిన వాయిదాల విడుదలకు ప్రభుత్వం ఇంకా అధికారిక తేదీని ప్రకటించలేదు. అయితే, మీడియా నివేదికల ప్రకారం 22వ విడత హోలీకి ముందు ఖాతాల్లోకి రావచ్చు.

### హోలీకి ముందు వాయిదా వస్తుందా?

మీడియా నివేదికల ప్రకారం, ఫిబ్రవరి 24న రైతుల ఖాతాలకు డబ్బును బదిలీ చేయవచ్చు. అయితే ఇది తాత్కాలిక తేదీ మాత్రమే. వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఈ వాదనలను ఇంకా ధృవీకరించలేదు. ఇంతలో కేంద్ర ప్రభుత్వం హోలీ పండుగకు ముందు రైతులకు ఈ బహుమతిని ఇవ్వవచ్చనే బలమైన ఊహాగానాలు కూడా ఉన్నాయి. దృఢమైన ప్రకటన వెలువడే వరకు, ఈ తేదీలను అంచనాలుగా మాత్రమే పరిగణించాలి. అయితే పీఎం కిసాన్ వాయిదా గత చరిత్రను పరిశీలిస్తే.. 19వ విడత నిధులు ఫిబ్రవరి 24న విడుదలయ్యాయి. దానికి ముందు 2024లో 16వ విడత నిధులు ఫిబ్రవరి 28న విడుదల చేసింది కేంద్రం. 2023లో కూడా 13వ విడత నిధుల్ని కేంద్రం ఫిబ్రవరి 27న విడుదల చేసింది. ఈ క్రమంలోనే ఈసారి కూడా 22 వ విడత డబ్బులు.. ఫిబ్రవరిలోనే విడుదలయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఎందుకంటే ప్రతి సారి ఫిబ్రవరిలో ఓ విడత వస్తుంది కాబట్టి 22వ విడత కూడా ఈ నెలలోనే తప్పకుండా వస్తుందని భావిస్తున్నారు.

### డబ్బు దారిలో ఎక్కడైనా ఇరుక్కుపోతుందా?

ఆర్థిక ప్రయోజనాలను పొందడానికి, అన్ని కాగితపు పనులు పూర్తి చేయడం చాలా ముఖ్యం. చిన్న చిన్న తప్పుల కారణంగా చాలా మంది రైతుల వాయిదాలు ఆలస్యం కావడం తరచుగా కనిపిస్తుంది. పెండింగ్ స్థితి అంటే మీ దరఖాస్తు ప్రక్రియలో లోపం ఉందని అర్థం. ఈ పథకం నుండి ప్రయోజనం పొందాలంటే, మీరు మీ ఆధార్ కార్డును మీ బ్యాంక్ ఖాతాకు లింక్ చేయాలి. అదనంగా, పాన్ కార్డ్ వెరిఫికేషన్, మీ బ్యాంక్ ఖాతాతో ఏవైనా సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి. అలా చేయడంలో విఫలమైతే నిధులను స్వీకరించడంలో గణనీయమైన ఇబ్బందులు తలెత్తవచ్చు.

# బంగారం, వెండి కొనేవారికి బిగ్ షాక్.. రూ.20 వేలు పెరిగిన ధర.. తెలుగురాష్ట్రాల్లో ఎంతంటే..?



భారతీయులకు సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్న పసిడి ధరలు అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, చెన్నై నగరాల్లో వెండి ధర ఏకంగా 20 వేల రూపాయలు పెరిగి సామాన్యులకు గట్టి షాక్ ఇచ్చాయి. పెళ్లిళ్ల సీజన్ వేళ పసిడి, వెండి ధరలు ఇలా పోటీ పడి పెరుగుతుండటంతో కొనుగోలుదారులు బెంబేలెత్తిపోతున్నారు. బంగారం భారతీయుల జీవితాల్లో ఓ భాగం. ఇది కేవలం ఒక మెటల్ కాదు ప్రత్యేక సెంటిమెంట్. పెళ్లి, పండగా ఇలా ఏ వేడుకైనా సరే బంగారం ఉండాల్సిందే. అయితే గత కొంత కాలంగా బంగారం ధరలు అంతకంతకూ పెరుగుతూ సామాన్యులకు గట్టి షాక్ ఇస్తున్నారు. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న పరిణామాల నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరలు మరోసారి పెరిగాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1910 పెరిగి రూ.159,280గా ఉంది. ఇది నిన్న రూ.1,57,370గా ఉంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.1750 పెరిగి ప్రస్తుతం 1,46,000గా ఉంది. ఈ ధర నిన్న రూ.1,44,250గా ఉంది. అయితే సిల్వర్ ధరలు ఒక్కసారిగా రూ.20వేలు పెరిగి సామాన్యుడికి గట్టి షాకిచ్చాయి. నిన్న కిలో వెండి ధర రూ.2,70,000గా ఉండగా.. ఇవాళ రూ.2,90,000కు పెరిగింది.

### ఢిల్లీ, చెన్నైలో ఇలా

దేశ రాజధాని ఢిల్లీలోనూ బంగారం ధరలు హైదరాబాద్ కంటే కొంచెం ఎక్కువగానే ఉన్నాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1910 పెరిగి రూ.1,59,430గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,57,520గా ఉంది. ఇక 22 క్యారెట్ల బంగారం రూ.1750 పెరిగి రూ.1,46,150గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,44,400గా ఉంది. అయితే వెండి ధరలు మాత్రం ఢిల్లీలో తక్కువగా ఉన్నాయి. కిలో వెండి రూ.5000 పెరిగి.. 2,75,000గా ఉంది. ఇక మన పక్క రాష్ట్రం చెన్నైలో బంగారం ధరలు భగభగమంటున్నాయి. 24క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ.2840 పెరిగి రూ.1,60,150గా ఉంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.2600 పెరిగి రూ.1,46,800గా ఉంది.




## ది కేరళ స్టోరీ సీక్వెల్..ట్రైలర్ విడుదల

### సంచలనం సృష్టిస్తున్న ట్రైలర్


2023లో బాక్సాఫీస్ వద్ద వివాదాలు సృష్టించిన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్‌గా 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, తాజాగా చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేపుతోంది. మొదటి భాగం కంటే ఈ సీక్వెల్ మరింత వివాదాస్పదంగా, అత్యంత తీవ్రమైన అంశాలతో రూపొందినట్లు ట్రైలర్ చూస్తుంటే స్పష్టమవుతోంది. రాబోయే 25 ఏళ్లలో భారత్ ఇస్లామిక్ రాజ్యంగా మారుతుంది అనే వివాదాస్పద డైలాగ్‌తో ఈ ట్రైలర్ ప్రారంభంకాగా.. ఈసారి దర్శకుడు కామాఖ్య నారాయణ్ సింగ్ కథను కేవలం కేరళకే పరిమితం చేయకుండా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నట్లు చెబుతున్న బలవంతపు మత మార్పిడిలు, లవ్ జిహాద్ వంటి అంశాలను ఇందులో చూపించారు. నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించిన ఈ చిత్రంలో గతంలో నటించిన అదా శర్మ స్థానంలో ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రలు పోషించారు. మత మార్పిడికి నిరాకరించిన యువతులను చిత్రహింసలకు గురిచేయడం, బలవంతంగా గొడ్డు మాంసం తినిపించడం వంటి కఠినమైన దృశ్యాలను మేకర్స్ ఈ ట్రైలర్‌లో పొందుపరిచారు. అయితే ఈ ట్రైలర్‌పై కేరళ నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బలవంతంగా గొడ్డు మాంసం తినిపించే సన్నివేశంపై వారు మండిపడుతున్నారు. కేరళలో బీఫ్‌ను అందరూ ఇష్టంగా తింటారని, ఎవరికీ బలవంతంగా తినిపించాల్సిన అవసరం లేదని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మరోవైపు, ఈ సినిమా సమాజంలోని చేదు నిజాలను ధైర్యంగా చూపిస్తోందని మరికొందరు సమర్థిస్తున్నారు.

## చాలాకాలం రుచి, వాసన శక్తిని కోల్పోయా

### తన అనారోగ్యంపై మమ్ముట్టి తొలిసారి వివరణ



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి తన అనారోగ్యంపై వస్తున్న వార్తలపై తొలిసారి స్పందించాడు. గత ఏడాది జూన్ సమయంలో ఆయన అనారోగ్యానికి గురై దాదాపు నాలుగు నెలల పాటు సినిమాలకు విరామం తీసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఆ సమయంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి తొలిసారిగా మీడియాతో మాట్లాడారు. తాను చాలా కాలం పాటు రుచి, వాసన చూసే శక్తిని కోల్పోయానని, ఇప్పుడి ప్పుడే నెమ్మదిగా ఆ ఇంద్రియ జ్ఞానాన్ని తిరిగి పొందుతున్నానని తెలిపారు. కంటి చూపు, వినికిడితో పాటు శ్వాస తీసుకునేటప్పుడు వాసనను గుర్తించగలగడం కూడా ఒక గొప్ప వరమని, అటువంటి సామర్థ్యాలను కోల్పోయినప్పుడే వాటి విలువ అర్థమవుతుందని ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. ముఖ్యంగా వినికిడి శక్తి లేని వారి బాధ వర్ణనాతీతమని, మనం ఇతరుల గొంతును వినగలుగుతున్నాం కాబట్టే వారిని మెల్లగా మాట్లాడమని అడగగలమని, కానీ ఆ సామర్థ్యం లేని వారికి శబ్దాల మధ్య తేడా తెలియదని పేర్కొన్నారు. ప్రస్తుతం మమ్ముట్టి పూర్తి ఆరోగ్యంతో తిరిగి షూటింగ్‌లలో బిజీ అయ్యారు. మహేష్ నారాయణన్ దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బ్జడెట్ చిత్రం 'పేట్రియాట్'. ఈ సినిమా కోసం మమ్ముట్టి ఇటీవలే డబ్బింగ్ పనులను కూడా పూర్తి చేశారు. ఈ సినిమా మలయాళ చిత్ర పరిశ్రమలో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలవనుంది. ఎందుకంటే సుమారు 18 ఏళ్ల తర్వాత మమ్ముట్టి, మోహన్ లాల్ కలిసి పూర్తిస్థాయి పాత్రల్లో స్క్రీన్‌ను పంచుకుంటున్నారు. వీరిద్దరితో పాటు విలక్షణ నటుడు ఫహాద్ ఫాజిల్ విలన్‌గా నటిస్తుండటం విశేషం. నయనతార, కుంచాకో బోబన్ ఇతర కీలక పాత్రల్లో కనిపిస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.




### అక్కినేని ప్రేమాభిషేకానికి

## 45 ఏళ్లు పూర్తి

అక్కినేని నాగేశ్వరరావు నటించిన చిత్రాల్లో ఎప్పటికీ గుర్తుండిపోయే ఐకానిక్ సినిమా 'ప్రేమాభిషేకం'. అప్పట్లో ఇది సిల్వర్ జూబ్లీ జరుపుకుంది. దేవదాసు తరవాత మళ్లీ అంతటి సినిమాగా ప్రాచుర్యం పొందింది. ఈచిత్రం విడుదలై 45 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ప్రత్యేక వీడియోను పంచుకుంది. లక్షల మంది హృదయాల్లో ఏఎన్నార్ ఎప్పటికీ జీవించే ఉంటారని పేర్కొంది.



## అలియాకు బాఫ్టా గౌరవం

ప్రముఖ బాలీవుడ్ కథానాయిక అలియా భట్‌కు మరోసారి అంతర్జాతీయ గౌరవం దక్కింది. బాఫ్టా(బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) 79వ ఎడిషన్ పురస్కారాలను అందించే ప్రెజెంటర్ల జాబితాను ప్రకటించింది. అందులో మన దేశం నుంచి బాలీవుడ్ కథానాయిక అలియా భట్ పాల్గొననున్నారు. గతంలో ప్రియాంక చోప్రా, దీపికా పదుకొణెలకు ఈ గౌరవం దక్కింది. ఈ వేడుక.. లండన్‌లోని రాయల్ ఫెస్టివల్ హాల్‌లో ఫిబ్రవరి 22న జరగనుంది. బాఫ్టా అవార్డుల నామినేషన్‌లలో బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ విభాగం నుంచి మణిపురి చిత్రం 'బూంగ్' నామినేట్ అయింది. తల్లిని బహుమతితో ఆశ్చర్యపరచాలని ప్రయత్నించే బూంగ్ అనే బాలుడి కథాంశంతో తెరకెక్కిందీ చిత్రం. దీంతో దర్శకురాలు లక్ష్మీ ప్రియదేవి కూడా ఈ వేడుకకి హాజరవుతారని సమాచారం. ఈ సినిమాని ఫర్హాన్ అక్తర్, రితేష్ సిధ్వాని తదితరులు సంయుక్తంగా నిర్మించారు.

### అల్లు, అట్లీల మూవీ రికార్డు

## అనౌన్స్‌మెంట్ సాంగ్‌కు మిలియన్ వ్యూయర్స్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరియు స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ ప్రాజెక్ట్ ఎఎ23. కేవలం ఒక చిన్న అనౌన్స్‌మెంట్ వీడియోతోనే సరికొత్త చరిత్రను సృష్టించింది ఈ కాంబో. అయితే సినిమా కోసం సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఓ పాటను కంపోజ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పాట ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డును అందుకుంది. ఈ పాటకి ఇన్‌స్టాలో 1 మిలియన్ కంటే ఎక్కువ రీల్స్ అందుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో ఒక ఇండియన్ ఫిల్మ్ అనౌన్స్‌మెంట్ థీమ్ ఈ స్థాయిలో వైరల్ అవ్వడం ఇదే తొలిసారి అని ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ అరుదైన ఘనత సాధించిన సందర్భంగా అల్లు అర్జున్, లోకేష్ కనగరాజ్ కలిసి దిగిన ఫోటో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో తెగ చక్కర్లు కొడుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ షూటింగ్ 2026లో ప్రారంభం కానుంది.

## బాలీవుడ్ వైపు తొలి అడుగు?

గతేడాది 'మదరాసి', 'కాంతార 2' లాంటి చిత్రాలతో మంచి విజయాన్ని అందుకుంది కథానాయిక రుక్మిణీ వసంత్. చిత్రపరిశ్రమకు వచ్చిన తక్కువ రోజుల్లోనే భాషతో సంబంధం లేకుండా అవకాశాల్ని అందుకుంటోన్న ఈ భామ.. బాలీవుడ్‌లో తన తొలి చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. 'కిల్' ఫేమ్ నిఖిల్ నగేశ్ భట్ దర్శకత్వంలో హిందీ హీరో కార్తిక్ ఆర్యన్ ఓ చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కథానాయికగా రుక్మిణీని ఎంపిక చేసినట్లు సమాచారం. స్క్రిప్ట్ ఇంకా ప్రారంభ దశలోనే ఉందని, త్వరలో నటీనటుల వివరాలతో ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశాలున్నాయని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. టీ సిరీస్ నిర్మాణంలో రాబోతున్న ఈ సినిమాతో రుక్మిణి, కార్తిక్‌ల జోడీ మెరుపులు ఎలా ఉంటాయో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం రుక్మిణి ఖాతాలో 'టాక్సిక్'తో పాటు పలు చిత్రాలున్నాయి.



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com